# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
23-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 63

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## తగ్గిన వైసిపి బలం!

**రాజ్యసభలో నాలుగుకు పడిపోనున్న ఆ పార్టీ సభ్యులు**

**2024 ఎన్నికల ఫలితాల సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం 11**



4లో

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దారుణ పరాజయం ఎదురైంది. కానీ ఆ పార్టీకి రాజ్యసభ తో పాటు శాసనమండలిలో బలం ఉండేది.



## మోగిన రాజ్యసభ నగారా!

**ఏపీ నుంచి నలుగురు సభ్యుల పదవీ విరమణ**

**వారి స్థానంలో కొత్త వారి ఎన్నికకు ఈసి నోటిఫికేషన్**

**అన్ని పార్టీల్లో ఆశావాహులు అధికం**

**ఒకటి రెండు రోజుల్లో అభ్యర్థులపై స్పష్టత**

**ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి మొదలైంది. రాష్ట్రం నుంచి పదవీ విరమణ చేయనున్న నలుగురు సభ్యుల స్థానంలో కొత్త వారి భర్తీ కోసం ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. దేశవ్యాప్తంగా పది రాష్ట్రాలకు చెందిన 24 మంది సభ్యులు పదవీ విరమణ చేయడంతో వారి స్థానంలో కొత్తవారి ఎంపిక కోసం ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించింది. అందులో భాగంగా ఏపీ నుంచి నలుగురు సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు.**

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పరిమల్ నత్వాని, టిడిపికి చెందిన సానా సతీష్ పదవీ విరమణ చేస్తున్నారు. వీరి స్థానంలో కొత్త వారి ఎంపిక కోసం నోటిఫికేషన్ జారీ చేసింది ఈసీ. వచ్చే నెల 18న ఎమ్మెల్యేలు రాజ్యసభ సభ్యులను ఎన్నుకోనున్నారు.

**కూటమికి ఏకపక్షమే..**

రాష్ట్రంలో కూటమికి ఏకపక్ష బలం ఉంది. 164 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో ఈ నాలుగు స్థానాలు కూటమి ఖాతాలో చేరనున్నాయి.

## బిజెపిలోకి రేవంత్ రెడ్డి!



**గత కొద్ది రోజులుగా జోరుగా ప్రచారం**

**ఇప్పటికిప్పుడు కాకున్నా.. భవిష్యత్తులో సాధ్యమే**

**హస్తం పార్టీలో ఇబ్బందులు వస్తే.. ఆప్షన్ గా కమలం**

**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిజెపిలో చేరతారా? ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుతో ఆయన భారతీయ జనతా పార్టీ గూటికి చేరే చాన్స్ ఉందా? ఇప్పుడు కాకున్నా భవిష్యత్తులో రేవంత్ అటువైపు ప్రయాణం ఉండబోతుందా? తాజాగా బిజెపి ఎంపీ ఒకరు తెలంగాణ సువేందు అధికారిగా రేవంత్ రెడ్డి ని ఎందుకు అభివర్ణించారు? తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో దీనిపై నే చర్చ నడుస్తోంది.**

2లో

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** అయితే ఇప్పటికిప్పుడు కాకున్నా.. భవిష్యత్తులో రేవంత్ కు బిజెపి అనే ఆప్షన్ ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

**ఏబీవీపీ తో ప్రస్థానం..**

ఏబీవీపీ తో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు రేవంత్ రెడ్డి. విద్యార్థి దశలో ఉన్నప్పుడు ఏబీవీపీలో చురుగ్గా పనిచేశారు. ఆ అనుభవంతోనే 2006లో జడ్పిటిసి గా ఇండిపెండెంట్గా పోటీ చేసి గెలిచారు. అలా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు దృష్టిలో పడ్డారు. 2009 ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని





## యనమల వర్సెస్ షరీఫ్!

3లో

**రాజ్యసభ పదవి కోసం సీనియర్ల మధ్య గట్టి పోటీ**

**ఎటూ తేల్చుకోలేకపోతున్న అధినేత చంద్రబాబు**

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పునరుద్ధరణ పై చంద్రబాబు ఫోకస్ పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. భవిష్యత్ రాజకీయాల కోసం తెలుగుదేశం పార్టీని క్రియాశీలకం చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలుగుదేశం తెలంగాణ పగ్గాలను నందమూరి వారసురాలు సుహాసిని కి కేటాయిస్తారన్న ప్రచారం సాగుతోంది.



## తెలంగాణ టిడిపి పగ్గాలు నందమూరి సుహాసినికి..!

**పార్టీ పూర్వ వైభవం దిశగా చంద్రబాబు ప్రణాళిక**

**వచ్చే ఎన్నికల్లో బిజెపితో పొత్తుకు సిద్ధం**




**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ప్రస్తుతం తెలంగాణ టిడిపిలో ఎటువంటి కార్యకలాపాలు జరగడం లేదు. అయితే కొద్దిమంది నేతలు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వైపు వస్తుంటారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటు శాతం మాత్రం తెలుగుదేశం పార్టీకి ఉంది. ఇక్కడ టిడిపి అధ్యక్ష బాధ్యతలు నందమూరి ఫ్యామిలీకి అప్పగిస్తే

2లో

## ప్రొఫెసర్ నాగేశ్వర్ క్షమాపణ!

**తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు స్పష్టికరణ**

**రెండు రోజుల కిందట పవన్ కళ్యాణ్ కు అమిత్ షా క్లాస్ పీకినట్లు ఇంటర్వ్యూలో వెల్లడి**

**ముప్పేట దాడితో వెనక్కి తగ్గిన రాజకీయ విశ్లేషకుడు**



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో విచిత్ర రాజకీయ పరిస్థితి చోటు చేసుకుంది. ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ నాగేశ్వర్ తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు. మూడు రోజుల కిందట

3లో

## కింజరాపు రామ్మోహన్ నాయుడు శాఖ మార్పు!

**గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఇచ్చే ఛాన్స్**

**ఒకప్పుడు ఎర్రం నాయుడు నిర్వర్తించిన శాఖలు అవి..**

2లో





## నేడు యాదగిరిగుట్టకు సిఎం రేవంత్

**వేద పాఠశాలకు భూమిపూజ**



3లో

## కడపపై లోకేష్ గురి!

**స్థానిక సంస్థలను టార్గెట్ చేసుకుని వ్యూహం**

**బలమైన నేతలను గుర్తించాలని నియోజకవర్గ ఎమ్మెల్యేలకు ఆదేశాలు**

**మంత్రి నారా లోకేష్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ప్రధానంగా ఆయన కడప జిల్లా పై ఫోకస్ పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ఇప్పటి నుంచే గట్టి వ్యూహాలు పన్నుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో కచ్చితంగా ఏకపక్షంగా స్థానిక సంస్థలను గెలుచుకోవాలని భావిస్తున్నారు. అయితే అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మార్కు బలవంతంగా ఏకగ్రీవాల ద్వారా కాదు.**

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఒక వ్యూహం ప్రకారం కడప జిల్లాలో సత్తా చాటాలని చూస్తున్నారు. క్షేత్రస్థాయిలో బలం పెంచుకోవడం ద్వారా వైయస్ ఫ్యామిలీ హవాను తగ్గించాలని భావిస్తున్నారు.

**టిడిపి కూటమి హవా..**

2024 అసెంబ్లీ ఎన్నికల్లో కడప జిల్లాలో ఘన విజయం సాధించింది కూటమి. దశాబ్దాలుగా వైయస్ కుటుంబ హవాను సైతం తట్టుకొని టిడిపి కూటమి ఏడు అసెంబ్లీ స్థానాలను సొంతం చేసుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం మూడు సీట్లకు మాత్రమే పరిమితం అయింది. అయితే అదేదో

2లో



4లో

## ఈసారి అసెంబ్లీకి షర్మిల!

**కడప జిల్లాలో రెండు స్థానాలపై గురి**

**కమలాపురం లేదా కడప అసెంబ్లీ స్థానం నుంచి..**

**ఇప్పటి నుంచే పావులు**

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైఎస్ షర్మిల ఈసారి రూటు మార్చారు. వచ్చే ఎన్నికల్లో పార్లమెంట్ స్థానానికి కాకుండా అసెంబ్లీకి పోటీ చేయాలని భావిస్తున్నారు. ముఖ్యంగా రెండు నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టారు. అది కూడా కడప జిల్లాలో. అందులో ఒకచోట 2029 ఎన్నికల్లో పోటీ చేసి.. అసెంబ్లీలో అడుగు పెట్టాలని గట్టి ప్రణాళిక వేసినట్లు తెలుస్తోంది. ఇప్పటినుంచి దానికి సంబంధించిన వ్యూహరచన ప్రారంభించినట్లు సమాచారం. ప్రధానంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు పై




# నేడు యాదగిరిగుట్టకు సిఎం రేవంత్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాడు యాదగిరిగుట్టలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. వేద పాఠశాలకు భూమిపూజ, లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకోనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్ విడుదలైంది. శనివారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ బేగంపేట నుంచి హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు సీఎం రేవంత్ రెడ్డి బయలుదేరుతారు. అనంతరం 9:15 గంటలకు ప్రతిపాదిత వేద పాఠశాల స్థలానికి చేరుకుంటారు. 9:15 నుంచి 9:45 మధ్య వేద పాఠశాలకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొంటారు. సరిగ్గా ఉదయం 9:37 గంటలకు ఎస్ఎల్ఎన్ఎస్‌డీ వేద పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. 9:50కు వేద పాఠశాల స్థలం నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి బయలుదేరుతారు రేవంత్ రెడ్డి. 10 గంటలకు దేవాలయానికి చేరుకుంటారు. 10 నుంచి 10:30 వరకూ స్వామివారిని దర్శించుకుంటారు. 10:30కు ప్రెసిడెన్షియల్ సూట్‌కు బయలుదేరి 10:40కి అక్కడికి చేరుకుంటారు. దయం 10:40 నుంచి 11 గంటల వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్రాంతి తీసుకుంటారు. 11 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 11:10కి హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అనంతరం 11:15కు యాదగిరిగుట్ట నుంచి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు.

# కింజరాపు రామ్మోహన్ నాయుడు శాఖ మార్పు!

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** కేంద్ర మంత్రివర్గ విస్తరణ కు అవకాశం ఉందని ప్రచారం నడుస్తోంది. ప్రధాని మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చి రెండేళ్లు సమీపిస్తోంది. దీంతో క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ తప్పకుండా వర్గాల్లో ఉంది. అయితే కొంతమంది శాఖల మార్పు కూడా ఉండబోతుందన్నది ఒక టాక్. ప్రధానంగా కింజరాపు రామ్మోహన్ నాయుడు శాఖ మార్పు అనివార్యం అని తెలుస్తోంది. ఆయనకు గతంలో తన తండ్రి నిర్వర్తించిన శాఖలను కేటాయిస్తారని సమాచారం.

### హ్యాట్రిక్ విజయం..

శ్రీకాకుళం పార్లమెంటు స్థానం నుంచి వరుసగా మూడుసార్లు గెలిచారు కింజరాపు రామ్మోహన్ నాయుడు. 2012లో కింజరాపు ఎర్రం నాయుడు అకాల మరణంతో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు రామ్మోహన్ నాయుడు. 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా గెలిచారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో గెలిచేసరికి రామ్మోహన్ నాయుడుకు కేంద్ర క్యాబినెట్లో చోటు దక్కింది. ఎన్డీఏలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి కావడంతో రామ్మోహన్ నాయుడుకు ఏకంగా పౌర విమానయాన శాఖ దక్కింది. రెండేళ్లుగా ఆ పదవి నిర్వర్తిస్తున్నారు రామ్మోహన్ నాయుడు. అయితే వరుసగా విమాన ప్రమాదాలు, వివిధ వివాదాలతో టార్గెట్ అయ్యారు రామ్మోహన్ నాయుడు. అయితే ఇప్పటికే విమానయాన రంగం ప్రైవేటీకరణ అయింది. అందుకే అది పెద్దగా కీలక శాఖగా భావించడం లేదు. అయితే ఈసారి ఆ శాఖను మార్చి గతంలో ఎర్రం నాయుడు నిర్వర్తించిన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ను రామ్మోహన్ నాయుడుకు ఇచ్చేందుకు ప్రధాని మోదీ సిద్ధపడినట్లు తెలుస్తోంది.

### అప్పట్లో తండ్రి..

1996లో ఎర్రం నాయుడు ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం నుంచి.. ఆ సమయంలో కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. దేవే గౌడ, అయితే గుజ్రాల్ ప్రభుత్వంలో కీలకమైన గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా వ్యవహరించారు. దేశంతో పాటు రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. ఇప్పుడు అదే శాఖను కింజరాపు రామ్మోహన్ నాయుడుకు అప్పగిస్తారని తెలుస్తోంది. అదే జరిగితే ఏపీకి కేంద్ర ప్రభుత్వ పరంగా సింహ భాగం ప్రయోజనాలు దక్కనున్నాయి. ఇప్పటికే దీనిపై కసరత్తు జరిగినట్లు సమాచారం. రామ్మోహన్ నాయుడు శాఖ మార్పుపై చంద్రబాబు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మొత్తానికైతే ఒకప్పుడు తన తండ్రి నిర్వర్తించిన శాఖలను రామ్మోహన్ నాయుడు కు కేటాయిస్తుండడం విశేషం.

# నీట్ పేపర్ లీకేజిలో దర్యాప్తు ముమ్మరం

## లాతూర్‌కు చెందిన డాక్టర్ అరెస్ట్

ముంబయి,మే22: లీకైన నీట్ గెస్ పేపర్‌ను కొనుగోలు చేసిన ఒక డాక్టర్‌ను సీబీఐ అదుపులోకి తీసుకున్నది. ఆయన ఆసుపత్రిలో ప్రత్యేక క్లాసులు నిర్వహించి నీట్ గెస్ పేపర్ లీక్ చేయడంపై ప్రశ్నిస్తున్నది. మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన పీడియాట్రిషియన్ డాక్టర్ మనోజ్ శిరూరేకు ఇప్పటికే అరెస్టయిన ఎన్టీఏ కమిటీలో సభ్యుడైన పూణెలికు చెందిన ప్రొఫెసర్ పీవీ కులకర్ణి, ఆర్‌సీసీ క్లాసెస్ డైరెక్టర్ శివరాజ్ మోటెగావ్‌కర్‌తో పరిచయం ఉన్నది. ఈ నేపథ్యంలో తన మేనల్లుడు, మేనకోడలు కోసం నీట్ గెస్ పేపర్‌ను ఆయన కొనుగోలు చేసినట్లు సీబీఐ దర్యాప్తులో తేలింది. దీంతో గురువారం లాతూర్‌లో డాక్టర్ మనోజ్‌ను సీబీఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పూణెలిలోని తమ కార్యాలయానికి తరలించి ప్రశ్నిస్తున్నారు. ఆ తర్వాత ఢిల్లీకి తీసుకెళ్లి ఆయన అరెస్ట్‌ను ప్రకటించనున్నారు. కాగా, నీట్ పరీక్షకు కొన్ని రోజుల ముందు డాక్టర్ మనోజ్‌కు చెందిన లాతూర్‌లోని ఆసుపత్రిలో పీవీ కులకర్ణి ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు సీబీఐ తెలిపింది. ఆర్‌సీసీ క్లాసెస్ డైరెక్టర్ శివరాజ్ కుమారుడు కూడా ఈ క్లాస్‌లకు హాజరైనట్లు పేర్కొంది. ఈ ఆసుపత్రిలోనే నీట్ గెస్ పేర్ లీకైనట్లు సీబీఐ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో శివరాజ్ కుమారుడు, డాక్టర్ మనోజ్ మేనకోడలు, మేనల్లుడిని కూడా సీబీఐ అధికారులు విడివిడిగా ప్రశ్నించారు. మరోవైపు నీట్ పరీక్షకు ముందు కుమార్తె కోసం లీకైన ప్రశ్నాపత్రాన్ని రూ. 5 లక్షలకు కొనుగోలు చేసినట్లు భావురావు కదమ్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో నాందేడ్‌లోని ఆ నివాసంపై సీబీఐ రైడ్ చేసింది. సుమారు ఎనిమిది గంటల పాటు జరిగిన సోదాల్లో కీలక పత్రాలను సీబీఐ అధికారులు పరిశీలించారు. భావురావు కుటుంబ సభ్యులను కూడా ప్రశ్నించారు. తదుపరి విచారణ కోసం పుణెలోని తమ కార్యాలయానికి రావాలని భావురావు, ఆయన కుటుంబ సభ్యులను సీబీఐ ఆదేశించింది.అయితే మే 3న నీట్ ఎగ్జామ్‌ను నిర్వహించగా పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 12న ఆ పరీక్షను ఎన్టీఏ రద్దు చేసింది. ఈ నేపథ్యంలో నీట్ పేపర్ లీక్‌లో పూణె, లాతూర్, నాందేడ్ వ్యక్తుల మధ్య సంబంధాలను సీబీఐ పరిశీలిస్తున్నది. నీట్ లీక్ పేపర్‌ను ఎంత మంది తల్లిదండ్రులు , ఎంతెంతకు కొనుగోలు చేశారు అన్నది దర్యాప్తు చేస్తున్నది.

# బిజెపిలోకి రేవంత్ రెడ్డి!

(మొదటి పేజీ తరువాయి)

పిలిచి మరి కొడంగల్ అసెంబ్లీ స్థానం ఇచ్చారు చంద్రబాబు. ఆ ఎన్నికల్లో రేవంత్ విజయం సాధించారు. 2014లో సైతం కొడంగల్ నుంచి రెండోసారి గెలిచారు. అయితే రాష్ట్ర విభజన తో తెలంగాణలో కెసిఆర్ పార్టీ అధికారంలోకి వచ్చింది. నవ్యాంధ్రప్రదేశ్లో అధికారం చేపట్టారు చంద్రబాబు. ఆ సమయంలో కెసిఆర్ పార్టీ పై విరుచుకుపడేవారు రేవంత్. కానీ కెసిఆర్ పాచికలకు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్తిగా ఉనికి కోల్పోయింది. ఆ సమయంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పార్టీ పగ్గాలను అప్పగించారు. కానీ అప్పటికే టిడిపి పై ఆకర్ష్ ప్రయోగంలో.. ఎమ్మెల్యేలంతా గులాబీ గూటికి చేరారు. ఇక టిడిపిలో కొనసాగలేనని.. భవిష్యత్ రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతానని ఒక నిర్ణయానికి వచ్చారు రేవంత్. టిడిపి అధినేత చంద్రబాబుకు సమాచారం ఇచ్చి మరి ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. 2021 లో తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారు. కాంగ్రెస్ నాయకత్వం సైతం రేవంత్ కు ఛాన్స్ ఇచ్చింది. సీనియర్ నేతలు ఉన్న 2023 ఎన్నికల్లో సారధ్య బాధ్యతలు అప్పగించింది. స్టార్ క్యాంపైనర్ గా మారి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు రేవంత్ రెడ్డి. ప్రస్తుతం రెండున్నర సంవత్సరాల పాలనను సజావుగా ముందుకు తీసుకెళ్లారు.

### కాంగ్రెస్ లో స్వేచ్ఛ..



కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం పూర్తిగా స్వేచ్ఛ ఇచ్చింది రేవంత్ రెడ్డికి. అప్పటికే కాంగ్రెస్ పార్టీలో హేమా హేమీలైన నాయకులు ఉన్నారు. వారందరికీ కాదని రేవంత్ కు ఎనలేని ప్రాధాన్యమిచ్చింది. కాంగ్రెస్ మార్కు రాజకీయాలను దాటుకుంటూ.. సీనియర్లను సమన్వయం చేసుకుంటూ.. తనకంటూ ఉన్న ఇమేజ్ను కొనసాగిస్తూ వచ్చారు రేవంత్ రెడ్డి. 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని.. తరువాత కేంద్ర రాజకీయాల్లోకి వెళ్తానని.. రాహుల్ గాంధీని ప్రధాని చేసి ఆ టీంలో కొనసాగుతానని తనకు తాను ప్రకటించుకున్న గొప్ప ధైర్యం ఉన్న నేత రేవంత్ రెడ్డి. కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వచ్చారు. ఆ పార్టీకి తాను ఒక ఆశాదీపం అయ్యారు. అలా రేవంత్ ద్వారా పూర్వవైభవం రావడంతో కాంగ్రెస్ పార్టీ సైతం అతడిని గుర్తించింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది.

### ప్రధాని పర్యటనతో..

అయితే ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటనలు పాల్గొన్నారు. అభివృద్ధి పనులు కావడంతో ప్రోటోకాల్ ప్రకారం ప్రధానితో వేదిక పంచుకున్నారు. ఈ క్రమంలో రేవంత్ ఉండాల్సింది అక్కడ కాదు అని.. తనతో కలిసి పనిచేస్తే తెలంగాణను మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. అప్పటినుంచి సీఎం రేవంత్ బిజెపిలో చేరుతారన్న ప్రచారం జాతీయ స్థాయిలో సైతం జరుగుతోంది. కానీ సీఎం రేవంత్ మాత్రం ఈ దేశానికి రాహుల్ ప్రధాని అయ్యేందుకు తనవంతు కృషి ఉంటుందని చెబుతున్నారు. కేవలం అభివృద్ధి పరంగా, కేంద్ర ప్రభుత్వ పరంగా ప్రధాని నరేంద్ర మోడీతో సఖ్యత కానీ.. రాజకీయంగా ఎంత మాత్రం కాదని తేల్చేశారు. అయితే ఒక్కటి మాత్రం నిజం. తెలంగాణలో తన సమర్థ రాజకీయ నాయకత్వాన్ని పెంచుకున్నారు రేవంత్ రెడ్డి. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ఎదగకపోయినా.. కాంగ్రెస్ పార్టీ వల్ల రేవంత్ కు ఇబ్బందికర పరిస్థితులు వచ్చినా.. బిజెపి రూపంలో ఒక ఆప్షన్ ఉంది. రేవంత్ రెడ్డి లాంటి బలమైన నేతను కచ్చితంగా బిజెపి అక్కున చేర్చుకుంటుంది. అంతవరకు రేవంత్ బిజెపి లో చేరిక ఒక ఊహాగానం మాత్రమే..

# కడపపై లోకేష్ గురి!

కూటమి ప్రభంజనం మాదిరిగా కాకుండా చూడాలని లోకేష్ ఆలోచన చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధించడం ద్వారా గ్రామస్థాయిలో కూడా బలోపేతం కావాలని చూస్తున్నారు. స్థానిక సంస్థల్లో గెలుపు గుర్రాలను గుర్తించి బరిలో దించేలా ఇన్చార్జి మంత్రులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ప్రతి గ్రామపంచాయతీలో టిడిపి కూటమి జండా ఎగురవేసేలా ఇప్పటినుంచి అభివృద్ధి మంత్రంతో ముందుకు సాగుతున్నారు లోకేష్.

**పక్కా స్కెచ్ :** పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే కూటమి ప్రభుత్వం ఒత్తిడితోనే ఆ విజయం సాధ్యమైందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొట్టి పారేసింది. కానీ తెర వెనుక లోకేష్ వ్యూహం మాత్రం పసిగట్ట లేకపోయింది. గతసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలవంతంగానే ఏకగ్రీవాలను చేసుకుంది. ఆ సమయంలో ఆ పార్టీ అనుసరించిన వైఖరి అందరికీ తెలిసిన విషయమే. అయితే కడపలో ఇప్పటికీ తమ పార్టీ బలంగా ఉందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. కానీ చాప కింద నీరుల లోకేష్ తన ప్రయత్నాలను మొదలుపెట్టారు. ప్రతి ఎమ్మెల్యేకు బలమైన దిశా నిర్దేశం చేశారు. తమ పరిధిలోని ప్రతి పంచాయితీ టిడిపి ఖాతాలో పడేలా కీలక సూచనలు చేశారు. టిడిపి తో పాటు కూటమి బలంగా ఉన్నచోట మిగతా రెండు పార్టీలు సైతం యాక్టివ్ కావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో వైయస్ కుటుంబ హవా ఇంతటితో నియంత్రించాలని.. అలా జరగాలంటే గ్రామస్థాయిలో జెండా పాతాలన్నది చంద్రబాబు ఆలోచనగా తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# తెలంగాణ టిడిపి పగ్గాలు నందమూరి సుహాసినికి..!




(మొదటి పేజీ తరువాయి)

బాగుంటుందన్న అభిప్రాయానికి చంద్రబాబు వచ్చినట్లు తెలుస్తోంది.

### కార్యవర్గాలను ప్రకటించినా..

ప్రస్తుతం తెలంగాణ తెలుగుదేశం పార్టీకి అధ్యక్షుడు లేరు. మొన్ననే జాతీయ, రాష్ట్ర కార్యవర్గాలను ప్రకటించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ కు పదోన్నతి ఇచ్చారు. ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ పేరు ప్రకటించారు. తెలంగాణకు సంబంధించి ఎవరి పేరు ప్రకటించలేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు కాసాని జ్ఞానేశ్వర్ టిడిపి తెలంగాణ అధ్యక్షుడిగా ఉండేవారు. అయితే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయానికి ఏపీలో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు అరెస్టు అయ్యారు. చాలా రోజుల పాటు బెయిల్ లభించలేదు. దీంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరి నుంచి టిడిపి తప్పుకుంది. ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు కాసాని జ్ఞానేశ్వర్. వెంటనే కెసిఆర్ పార్టీలో చేరిపోయారు. అప్పటినుంచి తెలంగాణ టిడిపి అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది.

### చాలామంది నేతలు సిద్ధం..

తెలంగాణలో తెలుగుదేశం పార్టీని యాక్టివ్ చేస్తే చాలామంది నేతలు ఆ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ ఎందుకో చంద్రబాబు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అయితే వచ్చే ఎన్నికల్లో బిజెపి బరిలో నిలిచి అధికారంలోకి రావాలన్న ప్రణాళికతో ఉంది. జనసేన తో పాటు టిడిపి తో పొత్తు పెట్టుకోవాలన్న ఆలోచన చేస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణ పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ చంద్రబాబు తో పాటు పవన్ నివాసాలకు వెళ్లారు. అయితే ఇప్పుడు తెలంగాణలో తెలుగుదేశం అధ్యక్ష బాధ్యతలను నందమూరి సుహాసిని కి కట్ట పెట్టాలని చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆమె దివంగత నందమూరి హరికృష్ణ కుమార్తె. జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ ల సోదరి. ఆమెకు తెలంగాణ టిడిపి పగ్గాలు అందించడం ద్వారా పార్టీకి పూర్వ వైభవం తేవాలని చంద్రబాబు ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# మోగిన రాజ్యసభ నగారా!

అయితే ఇందులో సానా సతీష్ ఏడాదిన్నర కిందట రాజ్యసభ సభ్యుడిగా ప్రమోట్ అయ్యారు. అయితే భర్తీ చేసిన సమయంలోనే మరోసారి రెన్యువల్ ఇస్తామని అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీ మేరకు ఆయనకు కొనసాగింపు ఉంటుంది. అయితే మిగిలిన మూడు రాజ్యసభ పదవులు.. మూడు పార్టీలు సమానంగా తీసుకుంటాయా? లేకుంటే టీడీపీ రెండు తీసుకుని జనసేనకు ఒకటి విడిచి పెడుతుందా? లేకుంటే బిజెపికి టిడిపి రెండు తీసుకుంటుందా? లేకుంటే మూడు పదవులు మూడు పార్టీలు పంచుకుంటాయా? అన్నది సస్పెన్స్ గా మారింది. ఒకటి రెండు రోజుల్లో దీనిపై ఒక నిర్ణయం ప్రకటించనుంది కూటమి.

### టిడిపిలో జూనియర్లతో పాటు సీనియర్లు..

తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఆశావాహులు చాలామంది ఉన్నారు. సీనియర్లతో పాటు జూనియర్లు సైతం ఆ పదవిని ఆశిస్తున్నారు. ముఖ్యంగా పార్టీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు రాజ్యసభ పదవిని ఆశిస్తున్నారు. ఆయన ఎంతవరకు మంత్రిగా చేశారు. ఎమ్మెల్యేగా సుదీర్ఘకాలం కొనసాగారు. ఒకసారి స్పీకర్ కూడా అయ్యారు. టిడిపి అధికారంలోకి వచ్చిన ప్రతిసారి యనమలకు కీలక పదవి దక్కుతూ వచ్చింది. అయితే చివరిగా గౌరవప్రదమైన పదవీ విరమణను ఆయన కోరుకుంటున్నారు. తనకు ఇష్టమైన కేంద్ర రాజకీయాలకు ఒక్కసారైనా వెళ్లాలని చూస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగుతున్న నేత. ఆపై బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో ఆయనకు అవకాశం దొరికి పరిస్థితి కనిపిస్తోంది. ఎస్సీ సామాజిక వర్గం నుంచి వర్ల రామయ్య, కేఎస్ జవహర్ వంటి నేతలు ఉన్నారు.. మరోవైపు భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ, మాజీ ఎంపీ గల్లా జయదేవ్, దేవినేని ఉమామహేశ్వరరావు లాంటి వారి పేర్లు వినిపిస్తున్నాయి. స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ సైతం రేసులో ఉన్నారని తెలుస్తోంది.

### ఆ రెండు పార్టీలది అదే పరిస్థితి..

మరోవైపు రాష్ట్రం నుంచి బిజెపికి ఒక పదవి కేటాయిస్తే మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి రేసులో ఉంటారని తెలుస్తోంది. మరోవైపు తమిళనాడుకు చెందిన అన్నామలై పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఏపీ నుంచి రాజ్యసభకు పంపించి.. తరువాత క్యాబినెట్లోకి తీసుకుంటారని టాక్ నడుస్తోంది. జనసేనకు సైతం ఈసారి పదవి దక్కే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటివరకు ఆ పార్టీకి రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. ఆ పార్టీ నుంచి ప్రముఖంగా పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ పేరు వినిపిస్తోంది. కొత్తగా మరో పారిశ్రామికవేత్తతో పాటు ప్రముఖ నిర్మాత పేరు తెరపైకి వచ్చింది. ఒకటి రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# భూదోపిడీ మీద ఉన్న శ్రద్ధ.. రైతన్నలపై ఏదీ

## భూ ఆక్రమణలపై ఎందుకు స్పందించడ లేదు

## సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్,మే22: కాంగ్రెస్ ప్రభుత్వానికి భూముల దోపడీ మీద ఉన్న శ్రద్ధ దేశానికి అన్నంపెట్టే రైతులపై లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. మొన్నటికి మొన్న రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి భూ హారతి ద్వారా కేసముద్రంలో అసైన్డ్ పట్టాలు ఆక్రమించాడని ఆరోపించారు. శంషాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరులు 90 ఎకరాల సీలింగ్ భూమిని తహసీల్దార్, కలెక్టర్ స్థాయిలో ఉత్తర్వులు ఇచ్చి వేల కోట్ల భూమిని దోపిడీ ఎలా చేశారో ఏసీబీ దాడిలో దొరికారు. అయినా కూడా ఇలాంటి వాటిపై రేవంత్ రెడ్డి దృష్టి పెట్టడని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టక రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ధాన్యం కొనుగోళ్లపై చేపట్టిన సమీక్ష తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. డబ్బు సంచుల మీద ఉన్న శ్రద్ధ ధాన్యం సంచుల సేకరణలో లేదని మండిపడ్డారు. తెలంగాణ వ్యాప్తంగా వడ్లు కొనక 45 రోజుల్లో 10 మంది చనిపోతే ఒక్కరు కూడా చనిపోలేదని సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సిగ్గు లేకుండా అబద్దాలు ఆడుతున్నారు. మంత్రి సొంత జిల్లాలో మహ్మద్ నసీరుద్దీన్ అనే రైతుల ధాన్యం రాశిపైనే మృతి చెందాడన్నారు. జనగామ జిల్లా ఏనెబావిలో కాంటాలు పెట్టడంలేదని కాంగ్రెస్ కార్యకర్తలే ఆందోళన చేరన్నారు. ఇనేక సంఘటనలు జరిగాయన్నారు. ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి, ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు. రాష్ట్రంలో ఇప్పటివరకు 35? ధాన్యం కూడా కొనుగోలు చేయలేదన్నారు.

# అదనపు ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టండి

## లీకేజీలను అరికట్టి, బడ్జెట్ లక్ష్యాలను అందుకోవాలి

## క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,మే22(ఆర్ఎన్ఎ): రాష్ట్ర ఆర్థిక పురోగతిని పరుగులు పెట్టించేందుకు, ఈ ఆర్థిక సంవత్సరం బ్జడెట్ అవసరాలకు అనుగుణంగా అదనపు ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన 'రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ' ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ కీలక భేటీకి కమిటీ సభ్యులైన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అదనపు ఆదాయ మార్గాల అన్వేషణ, వివిధ శాఖల ప్రగతిపై మంత్రుల బృందం అధికారులతో కలిసి లోతుగా సమీక్షించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించనున్న బ్జడెట్ అంచనాలకు అనుగుణంగా నిధుల సమీకరణ జరగాలని స్పష్టం చేశారు. బడ్జెట్ లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు లీకేజీలను పూర్తిగా అరికట్టాలని, అందుబాటులో ఉన్న అన్ని రకాల ఆదాయ వనరులను పూర్తి స్థాయిలో అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ముందస్తుగా నిర్దేశిరచుకున్న టైమ్ లైన్ ప్రకారమే అన్ని శాఖల అధికారులు ఆదాయాన్ని పెంపొందించేందుకు శ్రమించాలని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల ఉన్నతాధికారులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. అనివార్య కారణాలవల్ల ఈ సమావేశానికి రానటువంటి వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవ్వాలని ఆదేశించారు. రాష్ట్ర ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను అధికారులను ఆదేశించారు . రాష్ట్ర క్యాబినెట్ గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు.. మే 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సవరించిన భూముల మార్కెట్ విలువలు అమలులోకి రానున్నాయని అధికారులు ఈ సమావేశం లో మంత్రుల బృందానికి వివరించారు. దీని ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అలాగే పరిశ్రమల శాఖకు సంబంధించిన 'హిల్ట్ పాలసీ గైడ్‌లైన్స్' సిద్ధమయ్యాయని, వీటికి సంబంధించిన ఉత్తర్వులు తక్షణమే వెలువడనున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ , పరిశ్రమలు, రిజిస్ట్రేషన్లు, మైనింగ్, రెవెన్యూ, రవాణా తదితర కీలక శాఖలలో ప్రస్తుత వనరుల పురోగతి, రాబోయే రోజుల్లో సాధించాల్సిన ఆదాయ లక్ష్యాలపై మంత్రుల బృందం అధికారులకు దిశా నిర్దేశర చేసింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, మైన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, రెవిన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్, టీజీఐఐసీ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రొఫెసర్ నాగేశ్వర్ క్షమాపణ!

(మొదటి పేజీ తరువాయి)

ఓ టీవీ ఛానల్ డిబేట్లో పాల్గొన్న ప్రొఫెసర్ నాగేశ్వర్ కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నమ్మదగిన మిత్రుడు కాదని.. ఆయనతో స్నేహం తాత్కాలికమేనని.. జగన్మోహన్ రెడ్డి శాశ్వత మిత్రుడు అని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నట్టు కామెంట్స్ చేస్తారు. జగన్మోహన్ రెడ్డిని జైల్లో పెట్టాలని కోరిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అమిత్ షా క్లాస్ పీకినట్లు ప్రొఫెసర్ నాగేశ్వర్ సంచలన అంశాలను బయటపెట్టారు. అయితే దీనిపై ముప్పేట దాడి జరగడం.. ఆపై పోలీసు కేసులు నమోదవుతుండడం.. తన క్రెడిబిలిటీ తగ్గుతుందన్న భయంతో ఆయన బే షరతుగా ఆ కామెంట్స్ ను వెనక్కి తీసుకోవడం పొలిటికల్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

**మంచి విశ్లేషకుడిగా పేరు**

సమకాలీన రాజకీయ అంశాలపై ఎప్పటికప్పుడు విశ్లేషిస్తుంటారు ప్రొఫెసర్ నాగేశ్వర్. గతంలో ప్రొఫెసర్ గా ఎంతోమందికి బోధన సాగించిన చరిత్ర అయినది. ప్రొఫెసర్ నాగేశ్వర్ పాఠాలు అంటే విద్యార్థులు ఎంతోమంది ఆసక్తిగా ఎదురుచూసేవారు. ఆయన ఇంటర్వ్యూలకు ఎనలేని ఆదరణ ఉండేది. ఆయన డిబేట్లకు హాజరైతే చాలు టీవీల ముందు వాలిపోయేవారు. కానీ ఆయన ఇటీవల చేస్తున్న విశ్లేషణలో రాజకీయ ప్రేరేపితం ఉందన్న విమర్శలు ఉన్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై తీవ్ర విమర్శలు వచ్చాయి. పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి ఫోటో వేసుకోవడానికి ఎక్కువ మంది తప్పు పట్టారు. కానీ ప్రొఫెసర్ నాగేశ్వర్ మాత్రం దానిని సమర్థించారు. ఆ ఒక్కటే కాదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో ఆయన సానుకూలంగా విశ్లేషణ చేస్తారన్న విమర్శ ఉంది.

**ఓ టీవీ ఇంటర్వ్యూలో వెల్లడి..:** ఇటీవల ఓ టీవీ ఇంటర్వ్యూలో సంచలన విషయాలను బయటపెట్టారు ప్రొఫెసర్ నాగేశ్వర్. తనకు తెలిసిన విశ్వసనీయ సమాచారం అంటూ కొన్ని రకాల వ్యాఖ్యలు చేశారు. మొన్న ఆ మధ్యన మంత్రి నాదెండ్ల మనోహర్ ను తీసుకొని ఏపీ డిప్యూటీ సీఎం కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను కలిశారని.. జగన్మోహన్ రెడ్డిని జైల్లో వేయాలని కోరినందుకు క్లాస్ పీకారని చెప్పుకొచ్చారు. పైగా చంద్రబాబు ఇనిస్టాంట్ ఫ్రెండ్ అని... జగన్మోహన్ రెడ్డి శాశ్వత మిత్రుడు అని చెప్పినట్లు.. ఆ విషయాన్ని స్వయంగా పవన్ కళ్యాణ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తో జనసేన కోర్ కమిటీలో చెప్పించినట్లు ప్రొఫెసర్ నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. అయితే దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో వెనక్కి తగ్గారు. ఆధారాలు లేని మాటలతో.. ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడారంటూ నాదేండ్ల మనోహర్ గట్టిగానే బదులిచ్చారు. అసలు జనసేనకు కోర్ కమిటీ వ్యవస్థ లేనప్పుడు ఎలా చెబుతామని ప్రశ్నించారు. ఇంకోవైపు జనసేన నేతలు ఎక్కడికక్కడే ఫిర్యాదులు చేయడం ప్రారంభించారు. 24 గంటల పాటు ప్రొఫెసర్ నాగేశ్వర్ కు డెడ్ లైన్ విధించారు. దీంతో ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించాల్సి వచ్చింది. అయితే అనవసరంగా రాజకీయ వివాదాల జోలికి వెళ్లి ప్రొఫెసర్ నాగేశ్వర్ లాంటి వ్యక్తులు అడ్డంగా బుక్ అవుతుండడం పై మాత్రం ఎక్కువ మంది బాధపడుతున్నారు. అటువంటివారు రాజకీయ ప్రేరేపిత విశ్లేషణలు చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు.

# యనమల వర్సెస్ షరీఫ్!

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి మొదలైంది. నలుగురు సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు ఏపీ నుంచి. ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని, సానా సతీష్ పదవి విరమణ చేస్తారు. వారి స్థానంలో కొత్త వారి ఎన్నికల కోసం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ప్రస్తుతం కూటమి అధికారంలో ఉండడంతో ఆ నాలుగు పదవులు.. కూటమికే దక్కనున్నాయి. అయితే ఇందులో సానా సతీష్ టిడిపి సభ్యుడు. ఏడాది కిందట ఆయన ఎన్నిక కావడంతో మరోసారి కొనసాగింపు లభించనుంది. మిగతా మూడు పదవులను మూడు పార్టీలు పంచుకోనున్నాయి.



**విపరీతమైన పోటీ..**

ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో ఒక్క పదవి కోసం డజను మంది పోటీపడుతున్నారు. అయితే చివరికి ఇద్దరు సీనియర్ల మధ్య గట్టి పోటీ నెలకొంది. యనమల రామకృష్ణుడు వర్సెస్ మైనారిటీ నేత ఎంఏ షరీఫ్ అన్నట్టు ఉంది పరిస్థితి. ఒకవేళ బీసీలకు ఇవ్వాలనుకుంటే యనమ ల రామకృష్ణుడు పేరు ఖరారు అవుతుంది. ముస్లిం మైనారిటీలకు ఇవ్వాలి అనుకుంటే షరీఫ్ పేరు ఖరారు చేయడం ఖాయం. అయితే ఆ ఇద్దరూ నేతలు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్నారు. తెలుగుదేశం పార్టీ కష్ట కాలంలో ఉండగా అండగా నిలిచారు. ఎన్ని రకాల ఇబ్బందులు వచ్చినా పార్టీ నుంచి బయటకు వెళ్లలేదు. పార్టీకి వ్యతిరేకంగా కూడా మాట్లాడలేదు.

**ఇద్దరిదీ మంచి నేపథ్యం..**

యనమల రామకృష్ణుడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్నారు. 1983 నుంచి 2004 వరకు టిడిపి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారి ఆయనకు మంత్రి పదవి దక్కడం ఖాయం. 1994లో మాత్రం అసెంబ్లీ స్పీకర్గా ఎంపిక చేశారు ఎన్టీఆర్. అయితే 1995లో టిడిపి సంక్షోభంలో చంద్రబాబు వైపు నిలబడ్డారు యనమల రామకృష్ణుడు. అలా తెలుగుదేశం పార్టీని కాపాడుకోవడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. అందుకే చంద్రబాబు యనమల రామకృష్ణుడుకు ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు. 1999లో మంత్రి పదవి ఇచ్చారు. 2004లో పార్టీ అధికారంలోకి రాకపోయినా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పోస్ట్ ఆయనకు కల్పించారు. 2014లో ఎమ్మెల్సీగా ఉన్న యనమలను మరోసారి మంత్రిగా ఎన్నుకున్నారు. అయితే 2024 ఎన్నికల్లో మాత్రం ఆయన పోటీ చేయలేదు. ఎమ్మెల్సీగా కొనసాగింపు కూడా లభించలేదు. ఇప్పుడు రాజ్యసభ ముంగిట నిలబడ్డారు యనమల. మరోవైపు ఎంఏ షరీఫ్ సైతం తెలుగుదేశం పార్టీలో అత్యంత సీనియర్ నేత. 1983 నుంచి వివిధ హోదాల్లో పని చేస్తూ వచ్చారు. 2014లో పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. 2019లో శాసనమండలి చైర్మన్ పదవి ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల బిల్లును శాసనమండలిలోకి తనకున్న విచక్షణ అధికారాలతో అడ్డుకున్నారు షరీఫ్. అది ఒక చారిత్రాత్మక విజయం అమరావతి రైతులకు. ఆ సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది ఆయనకు. నాడు ఆయన అడ్డుకొని ఉండకపోతే అమరావతి రాజధానిని పూర్తిగా నిర్వీర్యం చేసేవారు. అందుకే ఇప్పుడు షరీఫ్ ను రాజ్యసభకు పంపిస్తారన్న టాక్ వినిపిస్తోంది. ఈ ఇద్దరు సీనియర్ల మధ్య గట్టి పోటీ నెలకొంది.



# రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన పోలీస్ కళాబృందం

## రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలి

## నాంపల్లి ఎస్ ఐ కే లింగారెడ్డి



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి బస్టాండ్ సెంటర్లో శుక్రవారం స్థానిక ఎస్ ఐ కే లింగారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం రోడ్డు ప్రమాదాల నివారణకై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ఆదేశానుసారం డి టి ఆర్ విభాగం పోలీస్ శాఖ వారి కళాబృందం వారు ఆటపాటలతో రోడ్డు భద్రత పట్ల జాగ్రత్తలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉండాలని, హెల్మెట్ లేకుండా రోడ్డు ప్రయాణం చేయొద్దని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, 18 సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని, అదేవిదంగా వేసవి దృష్ట్యా ఆభరణాలు ధరించి ఆరుబయట నిద్రించోద్దన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రేమ పేరుతో ఆడపిల్లలు మోసపోయి, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. ఆడపిల్ల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. పంటల సాగుకు సీజన్ మొదలవుతున్న సందర్భంగా రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసుకుని మోసపోదని అన్నారు. ప్రజాప్రతినిధులు ప్రతి గల్లిలో కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని, వాటి మీరు ద్వారా పోలీస్ శాఖకు సహకరించిన వారవుతారని ఎక్కడ ఏం జరిగినా సమాచారం తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రారెడ్డి, చల్లవాని కుంట గ్రామ సర్పంచ్ చందు నాయక్, నాంపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పానుగంటి వెంకటయ్య, పోలీసు సిబ్బంది, పోలీసుల కళాబృందం, గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మలేషియాలో 6న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరు కానున్న కెటిఆర్

## బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,మే22: మలేషియా తెలంగాణ అసోసియేషన్, బీఆర్ఎస్ మలేషియా సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 6 న కౌలాలంపూర్‌లో జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ రామారావు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమ బ్రోచర్‌ను మాజీ మంత్రి ,ఎమ్మెల్యే జి .జగదీశ్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా కేసీఆర్ పేరును గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ లేని లోటు రెండున్నర ఏండ్లుగా కనిపిస్తుందని వెల్లడించారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేక పోతుందని, కేసీఆర్ ఇచ్చిన పథకాలనూ ఇవ్వలేక పోతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయామని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అమెరికా దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో గతంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డల్లాస్‌లో జరిగాయని వివరించారు. దేశంలో బీజేపీ పాలనలో చిన్న పిల్లలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలపై అఘాయిత్యాలు చేస్తున్న నిందితులను పట్టుకునే శక్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ త్వరంలో ప్రారంభమవుతుందని, రైతులకు విత్తనాలు ,ఎరువులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి పాత గురువు, చీకటి గురువు చెప్పినట్లు రైతులను వ్యవసాయానికి దూరం చేస్తున్నారని మండిపడ్డారు .రైతాంగాన్ని ముంచి వ్యవసాయ సబ్సిడీలు దోచుకోవాలనే ఆలోచన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఏం జరిగిన ట్వీట్ చేసే రాహుల్ గాంధీ తెలంగాణలో మైనర్ బాలిక ఘటన పై ఎందుకు ట్వీట్ చేయ లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రజలకు , మహిళలకు శ్రీరామ రక్ష అని అన్నారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ ప్రెసిడెంట్ మహేష్ బిగాల, మైటా ప్రెసిడెంట్ తిరుపతి,ఉమెన్స్ వింగ్ సుప్రియ, బీఆర్ఎస్ మలేసియా ప్రెసిడెంట్ చిట్టీ బాబు, శివ, రాష్ట్ర నాయకులు నరసింహ రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి, ధర్మేందర్ రెడ్డి, పడాల సతీష్,పాల్గొన్నారు.




## ఎడిటోరియల్



# రేవంత్ ఆలోచనకు తగ్గట్లుగా ఫ్యూచర్ సిటీ కదిలేనా ?

రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నరేళ్లు దాటింది. ఇక రేవంత్ రెడ్డికి ఉన్నది కేవలం రెండేళ్ల కాలం మాత్రమే. ఈ రెండేళ్లలో ఆయన అనుకున్న పనులు నెరవేరుస్తారా అన్నది అనుమానమే. ఎందుకంటే ఈ రెండున్నరేళ్లలో గట్టిగా ఒక నిర్మాణాత్మక పనికూడా చేపట్టలేదు. ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయాలేదు. ఎందుకంటే కేవలం సంక్షేమాలతో నెట్టుకు వస్తున్నారు. రేషన్ కార్డులు పెంచడం, సన్నబియ్యం ఇవ్వడం, రైతు భరోసా వేయడం వంటివన్నీ అభివృద్ధి కిందకు రావు. ఈ క్రమంలో ఆయన పెద్ద పనిని తలన పెట్టుకున్నారు. అదే ఫ్యూచర్ సిటీ. ఇప్పుడున్న హైదరాబాద్ ఇంతగా పెరగడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. మెల్లాగా ఇది అల్లుకుంటూ పోవడం వల్ల పెరిగందే తప్ప రాత్రికి రాత్రి పెరగలేదు. చంద్రబాబు సైబరాబాద్‌కు బీజం వేసినా, ఇవాళ ఓఆర్ఆర్ వరకు నగరం విస్తరించడానికి దాదాపు రెండున్నర దశాబ్దాల కాలం పట్టింది. అందువల్ల ఒక సిటీని కట్టాలంటే అనుకున్నంత ఈజీగా అమాంతంగా కట్టలేం. అమరావతి కోసం నిధులు ఉండీ చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారు. మధ్యలో జగన్ మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. అమరావతి ఇప్పట్లో పూర్తి అయ్యేలా లేదు. పోలవరం కట్టడానికి దాదాపు 15 ఏళ్లు పట్టింది. నిధులు ఉండి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగవచ్చు. కానీ ఫ్యూచర్ సిటీ కోసం రూపాయి కూడా వెచ్చించడానికి లేదు. నిధుల లేమి రాష్ట్రాన్ని పట్టి పీడిస్తోంది. అక్కడ భూములు సేకరించి ఉన్నాయి కనుక ఫ్యూచర్ సిటీ కట్టేయలేం. కొన్ని కార్యాలయాలు తరలించినా, కొందరికి భూములు కేటాయించినా ఇది సాధ్యం అయ్యే పనికాదు. దీనికి తోడు కేవలం రెండంటే రెండేళ్ల కాలం మాత్రమే ఉంది. ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, నెట్ జీరో తరహాలో రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందులో ఎలాంటి రాజీ పడొద్దని కూడా చెప్పారు. ఈ మేరకు ప్రపంచస్థాయి నగరాలను అధ్యయనం చేసి ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఇప్పటికే అక్కడ ఓ ఈవెంట్ నిర్వహించి, పెట్టుబడిదారులను ఆహ్వానించినా, అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎలా అడుగు వేస్తారో అధికారుకలకు కూడా అర్థం కాదు. ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు అంశాలపై ఎన్ని ఆదేశాలు జారీ చేసినా నిర్దిష్ట ప్రణాళిక మేరకు ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టుల కోసం 500 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. మౌలిక సదుపాయాల నిర్మాణం తర్వాతే భూ కేటాయింపులు జరపాలన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకువచ్చేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను కూడా తీసుకొద్దామని, అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామన్నారు. జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమల నిర్మాణం ప్రారంభించేలా నిబంధనలు రూపొందించాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం కోసం 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, దీనికి లోగో, వెబ్‌సైట్ రూపొందించాలని ఆదేశించారు. పెట్టుబడులకు ముందుకొచ్చేవారికి ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను తీసుకురావాలని, గ్రూప్-1 స్థాయి అధికారులను నియమించాలన్నారు. ఇవన్నీ బాగానే ఉన్నా, అక్కడ మౌళిక వసతులు, ముఖ్యంగా రోడ్లు, నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సి ఉంటుంది. బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినా, అందుకు కేంద్రం త్వరగా నిధులు విడుదల చేయాల్సి ఉంది. 1500 ఎకరాల్లో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఫ్యూచర్ సిటీ దేనికి ప్రాధాన్యం అన్నది కూడా ముఖ్యమే. ఇప్పటికిప్పుడు అక్కడికి వెళ్లి ఉండలేం. అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎవ్వరు కూడా ఉండలేరు. ఇది ఓరకంగా చెప్పాలంటే త్రిశంకు స్వర్గాన్ని సృష్టించడమే అవుతుంది. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ఇటీవలే ప్రకటించారు. బహుశా ఇదే ధీమాతో మరో పదేళ్లకు దీని గురించి ప్లాన్ వేసుకున్నారా అన్నది తెలియదు. ఒకవేళ సిఎం రేవంత్ రెడ్డిని ప్రజలు మరోమారు గెలిపించక పోతే ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ ఏంటన్నది ప్రశ్నార్థకం. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఎవరు సిఎం అన్నది అప్పుడే నిర్ణయిస్తారు. ఒక్క వైఎస్ విషయంలో మాత్రమే రెండో ఆలోచన లేకుండా ఆయనను సిఎం చేశారు. అధిష్ఠానం ఎవరిని నిర్ణయిస్తే వారే ముఖ్యమంత్రి అని ప్రకటించడం కాంగ్రెస్ ఆనవాయితీ. దీనికి భిన్నంగా, వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్నారు. ఆయన చేసిన ఈ ప్రకటన కొంతమంది కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడకపోవచ్చు. అయితే తనకు తాను ఇలా ప్రకటించుకున్నా, పరిస్థితులు మన చేతుల్లో లేవు. తమిళనాడు, కేరళ, బెంగాల్ పరిస్థితులు చూశాం. వచ్చే రెండేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం.

# వ్యవసాయం ఈజీ..ధాన్యం అమ్మడం కష్టం

**తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోళు ,,తరలింపు ప్రహసనంగా మారింది. కల్లాల్లో రైతుల దీనస్థితి టీవీల్లో కనిపిస్తున్నా, పత్రికల్లో వార్తలుగా వస్తున్నా..ప్రభుత్వాల్లో చలనం కానరావడం లేదు. పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్న పాలకులకు సామన్య రైతుల వేదన కనిపించడం లేదు. ఎవరు పాలనలో ఉన్నా ఇదే దుస్థితి ఉంది. తమ హయాంలో గొప్పగా చేశామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ హాయంలోనూ ఇవే దృశ్యాలు కనిపించాయి.**



రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడం ప్రభుత్వాల బాధ్యత. లేదా ఏ పంటను కొంటారో చెప్పి అవే పంటలను పండించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కెసిఆర్ హయాంలో వరేస్తే ఉరే అంటూ చెప్పిన మాటలను అప్పుడే మర్చిపోతే ఎలా. దీనికి కెటిఆర్ సమాధానం చెప్పాలి. కానీ ప్రభుత్వంపై నిందలు మోపడం తప్ప గ్రామాలకు వెళ్లి, ప్రభుత్వాన్ని ఒప్పించి కొనుగోళ్లు చేయించే పాత్రను ప్రతిపక్షం తీసుకోవడం లేదు. ఇకపోతే ఇప్పుడేమో మంత్రులు చెప్పేదొకటి గ్రామాల్లో కనిపిస్తున్నదొకటి. వర్షాకాలం దగ్గర పడడంతో పాటు, అకాల వర్షాలతోనూ రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల కల్లాల్లో ధన్యం తడిసి కొట్టుకుపోయింది. రోజులతరబడి కొనుగోలు కేంద్రాల్లో రాత్రనక పగలనకా గోస పడుతున్నా.. అధికారులు కనికరిస్తలేరని అన్నదాతలు ఆవేదన చెందుతున్న తీరును ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ దేశంలో రైతులంటే అందిరికీ చులకనగా మారింది. ధాన్యం సేకరణపై ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. అయినా పరిస్థితిలో మార్పు రాలేదు. ధాన్యం కాంటా వేయడం లేదు. వేసిన ధాన్యం లారీలకు ఎక్కడం లేదు. లారీలకు ఎక్కేవరకు రైతులే కాపలాగా ఉండాల్సి వస్తోంది. ఆరుగాలం కష్టించి పండించిన పంటను అష్టకష్టాలు పడి కొనుగోలు కేంద్రాలకు తెస్తే రోజుల తరబడి వేచి చూసేలా చేయడం పాలకుల వైఫల్యం తప్ప మరోటి కాదు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పక్కా ప్రణాళిక లేకపోవడమే ఈ దుస్తితికి కారణం. ఇకపోతే తెచ్చిన ధాన్యం అకాల వర్షాలకు ఎక్కడ తడుస్తుందోనని ఆందోళన చెందుతున్నరు. మరోవైపు తాలు, తడిసిందన్న కారణాలతో రకరకాల కొర్రీలు పెడుతూ నిలువు దోపిడీ చేస్తున్న తీరు ఏ గ్రామం వెళ్ళినా కనిపిస్తుంది. కొనుగోలు కేంద్రంలో యంత్రాల కోసం గొడవలు, సీరియల్ నంబర్, వంతుల పేరిట నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక పండిన ధాన్యం రోడ్డుపైన ఆరబెట్టేందుకు ఉదయం రోడ్డుపై నేర్పుకోవాలి, సాయంత్రం టార్పాలిన్ కప్పి కాపలాకాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాలకు తడుస్తున్న వడ్లు మొలకెత్తుతుంది. కొనేటప్పుడు ఏం పరిస్థితి ఉంటుందోననే భయం పట్టుకున్నది. తడిసిన వడ్లను కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్య ఉంది. ఇలాంటి కష్టాల వల్ల సన్నకారు రైతుల నడ్డి విరుగుతోంది. ఎప్పుడు కొనుగోలు చేస్తారోనన్న ఎదురుచూపులకే రోజులు గడిచిపోతున్నాయి. ఎప్పుడు వానొస్తదో తెలియక భయంతో బతుకుతున్నారు. ముఖ్యంగా లారీలు రావడం లేదని ధాన్యం తరలించడం లేదు.

చాలాచోట్ల కడుపు మండిన రైతులు రోడ్డెక్కుతున్నరు. తెచ్చిన ధాన్యం కాంటా వేసి, లారీల్లో తరలించే ఏర్పాట్లు చేస్తే ఈ దుస్థితి రాదు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఒకటి,రెండు రోజుల్లో అన్‌లోడ్ చేయించేలా చర్యలు తీసుకోవాలి. లారీలు, హమాలీల కొరత కారణంగా రవాణాలో జాప్యం జరుగుతున్నది. ప్రజాప్రతినిధులు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు. ధాన్యం అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులను పాలకపక్ష నేతలు పరామర్శించడం లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. వర్షం పడితే ధాన్యం తడిసిపోతుంది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేయకపోవడంతో ఎండలో ఆరబోస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తూకం వేసిన గన్నీ బస్తాలు ఉండటం లేదు. లారీలు సకాలంలో రావడం లేదు. దీంతో ధాన్యం మిల్లులకు తరలించే వరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. లారీల సమస్య తీవ్రంగా ఉన్నదని, అదనంగా డబ్బులు ఇవ్వాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చెప్తున్నారు. ఈ యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లలో అడుగడుగునా రవాణా కష్టాలు నిత్యం ఎదురవుతున్నాయి. హమాలీలు అందుబాటులో లేకపోవడంతో పాటుగా లారీల కొరత వేధిస్తుండటంతో కల్లాల్లో ధాన్యం నిలిచి పోతుంది. రోజుల తరబడి వేచి చూస్తే కానీ ధాన్యం అమ్ముకునే పరిస్థితి లేకుండా పోయింది. దొడ్డు ధాన్యాన్ని దించుకునేందుకు రైస్ మిల్లర్లు తీవ్రంగా సతాయిస్తున్నారు. నాలుగైదు కిలోలు తరుగు పేరిట దోచేస్తున్నారు. లేదంటే లారీల్లోని ధాన్యం సంచులు దించుకునేందుకు ససేమిరా అంటున్నారు. లారీల యజమానులు సైతం సంచికి రూ.4వరకు వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైస్ మిల్లర్లకు తోడుగా పీఏసీఎస్ సెంటర్లలో సహకార సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రైతులను నిలువునా ముంచేస్తున్నారు. ధాన్యం తరలించడంలో జాప్యం జరుగుతుండటం తో రైతులు రోడ్డు ఎక్కి ఆందోళనలు చేయాల్సి వస్తోంది. ఎక్కడ చూసినా గన్నీ సంచులు లేవని, లారీలు వస్తలేవని మక్కలు కాంటా వేస్తలేరని రైతులు వాపోతున్నారు. కాంటా పెట్టాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. గన్నీ సంచులు లేవు మీరే కొనుక్కోవాలని అంటున్నారు. రైతులకు ఇది జీవన్మరణ సమస్యగా మారింది. ప్రభుత్వం వెంటనే దీనిపై దృష్టి సారించాలి. కలెక్టర్లు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదని పరిస్థితులు చెబుతున్నాయి. ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారన్నది పాలకుల చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంది.

# తగ్గిన వైసిపి బలం!

కానీ ఇప్పుడు ఆ బలం సైతం క్రమేపి తగ్గుముఖం పడుతుంది. ముఖ్యంగా రాజ్యసభలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం నాలుగుకు పడిపోనుంది. వైసిపి అధికారం కోల్పోయేనాటికి రాజ్యసభలో ఆ పార్టీ బలం అక్షరాలా 11 మంది సభ్యులు. 2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ విజయం సాధించింది రాజ్యసభలో. కానీ 2024 జూన్ నాటికి సీన్ మారింది. ఆ పార్టీ సార్వత్రిక ఎన్నికల తో పాటు అసెంబ్లీలో చతికిల పడింది.

**11 స్థానాలు క్రమేపి..**

రాజ్యసభలో ఏపీ ప్రాతినిధ్యం 11 మంది రాజ్యసభ సభ్యులు.. 2024 ఫిబ్రవరిలో ఆ 11 స్థానాలతో ముందంజలో ఉంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ అదే ఏడాది జూన్ నాటికి పూర్తిగా సీన్ రివర్స్ అయింది. ఏపీలో కూటమి అధికారంలోకి రావడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యులు ఒక్కొక్కరు ఆ పార్టీకి గుడ్ బై చెబుతూ వచ్చారు. ముందుగా మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్యలు గుడ్ బై చెప్పారు. దీంతో రాజ్యసభలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం 8కి పడిపోయింది. తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నెంబర్ 2 గా ఉన్న విజయసాయిరెడ్డి సైతం తన రాజ్యసభ పదవిని వదులుకున్నారు. పార్టీకి గుడ్ బై చెప్పేసారు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం రాజ్యసభలో ఏడుకు పడిపోయింది. ఇప్పుడు ఏకంగా ముగ్గురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేస్తుండడంతో ఆ సంఖ్య నాలుగుకు చేరనుంది.

**ప్రాధాన్యం ఇచ్చిన బిజెపి..**

వాస్తవానికి భారతీయ జనతా పార్టీ ఎంతో కొంత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఫేవర్ చేసింది. దానికి కారణం రాజ్యసభలో వైసిపి బలమే. అవసరాలరీత్యా కేంద్రం అడిగింది తరువాయి మద్దతు తెలిపేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కేవలం ఆ కారణంతోనే బిజెపి వైసిపి తో సఖ్యతగా మెలిగేది. ఇప్పుడు అదే రాజ్యసభలో వైసీపీ బలం తగ్గి కూటమి బలం పెరగనుంది. జాతీయస్థాయిలో కూడా వైసిపి హవా తగ్గిపోనుంది. ముమ్మందు ఆ నలుగురు రాజ్యసభ సభ్యులు సైతం పదవీ విరమణ చేస్తే వైసీపీకి పూర్తి బలం పడిపోతుంది. 2029 ఫిబ్రవరి నాటికి వైసీపీ బలం పూర్తిగా తగ్గిపోతుంది రాజ్యసభలో.

# మక్కరైతుల బొక్కబోర్లా

## కొనుగోళ్లు లేక నానా తంటాలు

నిజామాబాద్,మే22: నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో మక్కలు, జొన్న రైతుల పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జరగాల్సిన కొనుగోళ్లు ముందుకు కదలడం లేదు. అనుమతులు రాకపోవడంతో కొనుగోళ్ల ప్రక్రియనే చేపట్టలేదు. మే 20 నుంచి జొన్న కొనుగోళ్లకు మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసింది. ఇప్పటికే మార్కెట్ యార్డుల్లో నెలల తరబడి పంట ఉత్పత్తులతో రైతులు పడిగాపులు కాస్తూ వేచి చూస్తున్నారు. మక్క రైతుల పరిస్థితి దయనీయంగానే చేరింది. కొనుగోళ్లు తూతూ మంత్రంగా చేపట్టి చేతులు ఎత్తేశారు. రూ.2400 కనీస మద్దతు ధర అన్నది ఎక్కడా అమలు కావడం లేదు. మక్క రైతులు బాధలకు ప్రభుత్వం స్పందించడం లేదు. మార్క్‌ఫెడ్ అధికార యంత్రాంగం చేతులు ఎత్తేసినట్లే కనిపిస్తోంది. కొనుగోళ్ల విషయంపై మౌనం పాటిస్తోంది. ప్రైవేటు కొనుగోళ్లు మినహాయించగా 8లక్షల 65వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 6లక్షల 29వేల 915 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని సేకరించారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 739 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.అన్ని చోట్ల కేంద్రాలను తెరిచారు.

# ఈసారి అసెంబ్లీకి షర్మిల!

(మొదటి పేజీ తరువాయి)



గురిపెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. తమ కుటుంబ ఓటు బ్యాంకుకు తోడు వైసీపీలో అసంతృప్తి వర్గాన్ని తిప్పుకుంటే.. సునాయాస విజయం దక్కుతుందని అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది.

**మొన్న ఎంపీ అభ్యర్థిగా..**

మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా కడప పార్లమెంట్ స్థానానికి పోటీ చేశారు షర్మిల. గట్టి పోటీ ఇచ్చారు. దాదాపు 1,50,000 కు పైగా ఓట్లను సొంతం చేసుకున్నారు. వైసీపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డిని ఓడించినంత పని చేశారు. ఆయన మెజారిటీని గణనీయంగా తగ్గించగలిగారు. త్రిముఖ పోటీలో నెగ్గారు అవినాష్ రెడ్డి. భూపేష్ రెడ్డి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి రెండవ స్థానంలో నిలిచారు. షర్మిల మూడో స్థానంలో నిలిచిన దాదాపు రెండు లక్షల వరకు ఓట్లను సొంతం చేసుకున్నారు అంటే బలం ఏ స్థాయిలో చూపించారో అర్థం అవుతోంది. అందుకే ఈసారి అసెంబ్లీకి పోటీ చేస్తే తప్పకుండా గెలుస్తారన్న అంచనాలు ఉన్నాయి. పైగా జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలు ప్రస్తావించడం లేదన్న విమర్శ ఉంది. తనను గెలిపిస్తే అసెంబ్లీకి వెళ్లి గట్టి వాదనలు వినిపిస్తానని షర్మిల ప్రజలను కోరే అవకాశం ఉంది.

**కమలాపురం ఎందుకంటే?**

షర్మిల ప్రధానంగా కమలాపురం నియోజకవర్గం పై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. అది తన తల్లి విజయమ్మ పుట్టినిల్లు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత మేనమామ రవీంద్రారెడ్డి అక్కడ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయారు. ఆ నియోజకవర్గ నుంచి పోటీ చేస్తే తప్పకుండా గెలిచే ఛాన్స్ ఉంటుందని ఓ సర్వే ద్వారా షర్మిల తెలుసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు షర్మిల కడప అసెంబ్లీ నియోజకవర్గం పై కూడా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. అక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు ఉన్నాయి. ఇప్పటివరకు వైసీపీ తరఫున అక్కడ అంజాద్ బాషా ఎమ్మెల్యేగా ఉంటూ వస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయారు. అయితే ఆ సీటుపై కడప మాజీ మేయర్ సురేష్ బాబు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కూడా తనకు టిక్కెట్ ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం. దీంతో అధికార పార్టీలో విభేదాలు ఉన్నాయని.. అటువంటి చోట రంగంలోకి దిగితే అసంతృప్తి నేతలు తనకు సహకారం అందిస్తారని షర్మిల భావిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే షర్మిల కడప జిల్లాలో రెండు సీట్లపై ఫోకస్ పెడుతుండడం వైసిపికి మింగుడు పడని అంశం.

# మలక్ పేట యశోద ఆసుపత్రిలో అరుదైన చికిత్స విజయవంతం

## "ప్లాసెంటా ఫర్ క్రెటా " గర్భాశయం చీలిక కేసు విజయవంతం...

**చౌటుప్పల్, మే 22, క్రైమ్ మిర్రర్ :** ప్రాణాంతకమైన అరుదైన "ప్లాసెంటా పర్క్రెటా"తో గర్భాశయం చీలిక కేసుకువిజయవంతంగా చికిత్స చేసినట్లు యశోద హాస్పిటల్,మలక్ పేట్ వైద్యబృందం తెలిపింది. శుక్రవారం 9హెచ్ హోటల్ లో జరిగిన సమావేశంలో వైద్య బృందం పాల్గొని వివరాలు వెల్లడించారు."ప్లాసెంటా పర్క్రెటా" అనేది అత్యంత అరుదైన మరియు ప్రాణాపాయకరమైన గర్భధారణ సంబంధిత అత్యవసర వైద్య పరిస్థితి,ఈ వ్యాధిలో ప్లాసెంటా గర్భాశయ గోడను దాటి బయటకు పెరిగి గర్భాశయ చీలిక, తీవ్రమైన అంతర్గత రక్తస్రావం, హేమరేజిక్ షాక్, శ్వాసకోశ వైఫల్యం మరియు తల్లి ప్రాణాపాయానికి దారితీసే ప్రమాదం ఉంటుందని తెలిపారు . ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో తక్షణ నిర్ధారణ, అత్యవసర శస్త్రచికిత్స, రక్త మార్పిడి, ఐసీయూ పర్యవేక్షణ మరియు బహుళ విభాగాల సమన్వయంతో చికిత్స ఎంతో కీలకమని అన్నారు.ఇటీవల 28 వారాలు ం 6 రోజుల గర్భిణి అయిన 27 సంవత్సరాల మహిళ తీవ్రమైన కడుపు నొప్పి, గుండె దడ, వాంతుల భావన, తల తిరగడం మరియు శిశువు కదలికలు తగ్గిపోవడం వంటి సమస్యలతో మలక్ పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో అత్యవసరంగా చేరారు. ఆసుపత్రికి చేరేసరికి రోగి తీవ్ర రక్తపోటు పడిపోవడం (హేమరేజిక్ షాక్) మరియు శ్వాస సమస్యలతో ప్రమాదకర స్థితిలో ఉన్నారు.

**అత్యవసరంగా నిర్వహించిన సీటీ స్కాన్ మరియు ఇతర పరీక్షల్లో:** ప్లాసెంటా పర్క్రెటా కారణంగా గర్భాశయ చీలిక పొత్తికడుపులో తీవ్రమైన అంతర్గత రక్తస్రావం గర్భంలోని శిశువు మరణించడం రక్తనష్టం వల్ల హేమరేజిక్ షాక్ మరియు టైప్-1 రెస్పిరేటరీ ఫెయిల్యూర్ ఉన్నట్లు వైద్యులు గుర్తించినట్లు తెలిపారు. అత్యాధునిక పరీక్షలు -- మల్టీడిసిప్లినరీ వైద్య చికిత్స డా. ఎం.వి. జ్యోత్స్న, కన్సల్టెంట్ అబ్సత్త?ట్రీషియన్, గైనకాలజిస్ట్ ల ఆధ్వర్యంలో క్రిటికల్ కేర్, అనస్తీషియా, జనరల్ మెడిసిన్, బ్లడ్ బ్యాంక్ నిపుణుల బృందం అత్యవసర చికిత్స ప్రారంభించిందని తెలిపారు. రోగిని స్థిరపరచడానికిఐవీ ఫ్లూయిడ్స్ నోరాడ్రినలిన్ ఇన్ఫ్యూషన్ రక్తం మరియు రక్త ఉత్పత్తుల మార్పిడి ఐసీయూ పర్యవేక్షణ చేపట్టారు.

**తర్వాత అత్యవసరంగా:**

లాపరోటమీ ం మృత శిశువు డెలివరీ ం సర్వికల్ సెర్క్లేజ్ తొలగింపు జనరల్ అనస్తీషియా క్రింద విజయవంతంగా నిర్వహించారు.శస్త్రచికిత్సలో గుర్తించిన అంశాలు

**శస్త్రచికిత్స సమయంలో:** సుమారు 2.5 నుంచి 3 లీటర్ల వరకు అంతర్గత రక్తస్రావం గర్భాశయం ఎడమ భాగంలో 4 ఐ 4 సెం.మీ చీలిక ఆ చీలిక ప్రాంతంలో ప్లాసెంటా గర్భాశయాన్ని దాటి




అతుక్కుపోవడం తీవ్రమైన రక్తస్రావం గుర్తించారు.వైద్యులు గర్భాశయ చీలికను విజయవంతంగా మరమ్మతు చేసి రక్తస్రావాన్ని నియంత్రించారు. శస్త్రచికిత్స సమయంలో ఎఫ్ ఆర్ బి సి , ఎఫ్ ఎఫ్ సి మరియు ప్లేట్లెట్ యూనిట్లు కూడా అందించారు.చికిత్స మరియు ఆసుపత్రి పర్యవేక్షణఅత్యవసర ప్రసూతి మరియు క్రిటికల్ కేర్ చికిత్స వెంటనే ప్రారంభించారు. సీటీ స్కాన్ ద్వారా ప్లాసెంటా పర్క్రెటా మరియు గర్భాశయ చీలికను నిర్ధారించారు. హేమరేజిక్ షాక్ మరియు శ్వాస సమస్యలకు ఐసీయూలో చికిత్స అందించారు. అత్యవసర ప్రాణరక్షక శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. రక్త మార్పిడి మరియు రక్తపోటు స్థిరీకరణ చేపట్టారు. ఐవీ యాంటీబయోటిక్స్, ఆక్సిజన్ సపోర్ట్, నొప్పి నివారణ మందులు మరియు ఇతర సహాయక చికిత్స అందించారు. శస్త్రచికిత్స అనంతరం ఐసీయూలో పర్యవేక్షించారు. రోగి క్రమంగా కోలుకుని స్థిర స్థితికి చేరుకున్నారు.అద్భుతమైన ఫలితం శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యం మెరుగుపడింది.హేమరేజిక్ షాక్ను విజయవంతంగా నియంత్రించారు. భారీ అంతర్గత రక్తస్రావాన్ని అడ్డుకున్నారు.రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరపడింది. శ్వాస సమస్యలు తగ్గాయి. శస్త్రచికిత్స అనంతర కోలిక సాఫీగా కొనసాగింది. రోగిని స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేశారు.వైద్యుల అభిప్రాయాలు "ప్లాసెంటా పర్క్రెటా వల్ల గర్భాశయ చీలిక ఏర్పడటం అత్యంత ప్రమాదకరమైన అత్యవసర పరిస్థితి. చికిత్స ఆలస్యం అయితే తల్లి ప్రాణాలకు తీవ్రమైన ముప్పు ఏర్పడుతుంది. ఇటువంటి సందర్భాల్లో తక్షణ నిర్ధారణ, అత్యవసర శస్త్రచికిత్స, రక్త మార్పిడి, ఐసీయూ పర్యవేక్షణ మరియు బహుళ విభాగాల సమన్వయంతో చికిత్స చాలా కీలకం."డా. ఎం.వి. జ్యోత్స్న, కన్సల్టెంట్ ఒబెట్రీషియెన్, గైనకాలజిస్ట్ , యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్పేట్. "తీవ్ర రక్తస్రావం మరియు హేమరేజిక్ షాక్తో వచ్చే రోగులకు వెంటనే స్థిరీకరణ, ఐవీ ఫ్లూయిడ్స్, రక్త మార్పిడి, ఆక్సిజన్ సపోర్ట్, నిరంతర ఐసీయూ పర్యవేక్షణ అత్యంత కీలకం. శస్త్రచికిత్స ముందు మరియు తర్వాత క్రిటికల్ కేర్ నిర్వహణ రోగి ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషించింది."డా. కలాధర్ ఎస్, సీనియర్ కన్సల్టెంట్,హెచ్ఓడీ, క్రిటికల్ కేర్ మెడిసిన్, యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్పేట్."అధిక రక్తస్రావంతో కూడిన హైరిస్క్ గర్భధారణ సమస్యల్లో ప్రారంభ దశలోనే సరైన వైద్య పరీక్షలు మరియు విభిన్న విభాగాల సమన్వయం చాలా అవసరం. మెటబాలిక్ అసమతుల్యతల సరిదిద్దడం, ఇన్ఫెక్షన్ పర్యవేక్షణ, సహాయక వైద్య చికిత్సల వల్ల రోగి కోలుకునే అవకాశాలు మెరుగుపడతాయి."డా. గుత్తా శశిధర్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్పేట్. ఈ కేసు ప్రాధాన్యత ఈ కేసు ద్వారా అరుదైన ప్రసూతి అత్యవసర పరిస్థితిని తొందరగా గుర్తించడం అధునాతన ఇమేజింగ్ ద్వారా సరైన నిర్ధారణ గర్భాశయ చీలిక మరియు భారీ రక్తస్రావాన్ని విజయవంతంగా నియంత్రించడం బహుళ విభాగాల సమన్వయంతో ప్రాణరక్షక చికిత్స అందించడం అత్యాధునిక ప్రసూతి మరియు క్రిటికల్ కేర్ సేవల ప్రాముఖ్యత ప్రతిఫలించాయి.

**లియశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందన..**

ఈ కేసు యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో అందుబాటులో ఉన్న అత్యాధునిక అత్యవసర ప్రసూతి చికిత్స, క్రిటికల్ కేర్ సదుపాయాలు, రక్త మార్పిడి సేవలు, శస్త్రచికిత్స నైపుణ్యం మరియు ఐసీయూ పర్యవేక్షణ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ప్లాసెంటా పర్క్రెటా వంటి అత్యంత క్లిష్ట మరియు ప్రాణాపాయకర పరిస్థితిని సమయానికి గుర్తించి విజయవంతంగా చికిత్స చేయడం ఆసుపత్రి నైపుణ్యానికి నిదర్శనం. ఆధునిక సాంకేతిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, అత్యవసర వైద్య సేవలు మరియు సమగ్ర పోస్ట్-ఆపరేటివ్ పర్యవేక్షణ రోగి కోలుకోవడంలో కీలక పాత్ర పోషించాయి. యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం తెలిపిన ప్రకారం,అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన నిపుణులు మరియు ఆధారపూర్వక వైద్య విధానాలతో హై రిస్క్ గర్భధారణలు మరియు క్లిష్ట అత్యవసర పరిస్థితులకు అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తున్నామని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్పేట్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, మరియు అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో సురక్షితమైన, నాణ్యమైన మరియు సమయోచిత వైద్య సేవలను అందించడంలో తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు.

**మరిన్ని వివరాలకోసం**

ఎ. వాసుకిరణ్ రెడ్డి -- 97057 71230 / 99499 98378 నెంబర్లను సంప్రదించి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు అని తెలిపారు.



## జగిత్యాల జిల్లాలో గంజాయి నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతోంది...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, గొల్లపల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.?ఈ సోదాల్లో ప్రత్యేకంగా రంగంలోకి దిగిన 'ట్రెయిన్డ్ డాగ్ స్క్వాడ్' సహాయంతో కిరాణా షాపులు, పాన్ డబ్బాలు, అనుమానాస్పద స్థలాలను అణువణువూ గాలించారు.?గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, యువత తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని ఈ సందర్భంగా ఎస్సై అవగాహన కల్పించారు.?జిల్లాలో గంజాయి రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని, సమాచారముంటే వెంటనే పోలీసులకు తెలపాలని హెచ్చరించారు.

## మూడు రోజులుగా పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

### పట్టించుకోని అధికారులు... స్థానికుల ఆగ్రహం



**కూకట్పల్లి, మే 22 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ సప్తగిరి కాలనీ రోడ్ నెంబర్--2లో గత మూడు రోజులుగా డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతూ స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. రోడ్డంతా మురుగు నీటితో నిండిపోవడంతో కాలనీవాసులు దుర్వాసన, దోమల సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు.ప్రధాన రహదారిపై డ్రైనేజీ నీరు చేరడంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## పాపిరెడ్డి నగర్ ను అభివృద్ధి పరిచేందుకు అహర్నిశలు కృషి

### పాపిరెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి

**కట్ పల్లి, మే 22 (క్రైమ్ మిర్రర్) :** పాపిరెడ్డి నగర్ కాలనీ ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి సమస్యలు లేకుండా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్ నెంబర్ 20సి లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్ల ను పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉట్ల చంద్రారెడ్డి స్థానిక ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ఆదేశాలతో జిహెచ్ఎంసి అధికారులు సహకారం తో రోడ్ల మరమ్మతులను శుక్రవారం చేయించారు. త్వరలోనే స్కూల్స్ రి ఓపెన్ కావడం జరుగుతుందని, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా, వర్షా కాలం వస్తున్నందున గుంతలల్లో నీరు నిలిచి దోమలు చేరడం వలన డెంగ్యూ జ్వరాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్. భగవంతరెడ్డి, లక్ష్మణ్, అరుణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.







## మాదరి భాగ్యరెడ్డివర్మ సేవలు చిరస్మరణీయం... కర్మడాకయ్య

**బాలానగర్, మే 22 (క్రైమ్ మిర్రర్) :** గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంగం (ఏఐఏవైయస్ )అధ్యక్షులు కర్మనాగరాజు ఆధ్వర్యంలో హైదరాబాద్ అంబేద్కర్ మాదరి భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతి ని మూసాపేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ గూడ్స్ షెడ్ రోడ్ అంబేద్కర్ స్టేట్యూ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్మడాకయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు అయిన కర్మడాకయ్య, కర్మనాగరాజు మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ దళితసమాజానికి చేసిన సేవలగురించి కొనియాడారు. దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ మే 22, 1888న జన్మించారు. సంఘసంస్కర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్రమండలి, మన్యసంఘం, సంఘసంస్కార నాటకమండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరాబాదు ప్రాంతంలో సంఘసంస్కరణలకై కృషిచేశాడు. ఆదిహిందూ సర్వీసెస్ సంస్థను స్థాపించి దాని ద్వారా బాల్య వివాహాలు,దేవాదాసి,జోగిని, మాతంగి, బేసివిని, తదితర సాంఘీక మూఢచారాల పై మధ్యపానం, మూఢనమ్మకాల పై నిజాం నవాబులు, బ్రిటిష్ వారితో అలుపెరుగనిపోరాటం చేసి వాటిని రూపు మాపడంలో విజయం సాధించారు. బాలికల కోసం చాదర్ ఘాట్ లో 26 బాలికల ఉన్నతల పాఠశాలలను స్థాపించారు. వారి సేవలను గుర్తించి నిజాం ప్రభుత్వం 26 పాఠశాలల లో తెలుగు భాషను ప్రవేశపెట్టారు. లండన్ లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి భారత దేశం తరుపున దళితుల సమస్యల పై మాట్లాడే అర్హత బాబాసాహెబ్ అంబేద్కర్ అని ప్రకటించారు. తెలంగాణా ప్రభుత్వం వారి జీవిత చరిత్రని పాఠ్య పుస్తకాలలో చేర్చాలని, ట్యాంక్ బండ్ వద్ద కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.బి ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్మ రవీందర్, హెచ్ఎల్ యూనియన్ నాయకులు కుతాడి కృష్ణా,పోలేపల్లి శ్రీకాంత్, గురజాల నాగరాజ్,ఐసిడి కంటైనర్ యూనియన్ నాయకులు పాషా,జగన్, బొమ్మర్ది సతీష్,రాజానర్సింహ, మల్లికార్జున యాదవ్,కర్మమహేష్, రమేష్ పాటిల్, శివ తదితరులు పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్సైట్కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595

# శంషాబాద్‌లో రూ. 1000 కోట్ల భూ కుంభకోణంపై

# సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

**కాటేదాన్ బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్**

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పడుకున్నారా? వాటా పంచుకుంటున్నారా?**

**సీఎం పేరు చెప్పుకునే ఆ 'బ్రోకర్' వెనుక ఉన్న అసలు హస్తాన్ని బయటపెట్టాలి.**

**94 ఎకరాల భూ ప్రొసీడింగ్స్ రద్దు చేయాలి.. లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు.**

**గండిపేట్ క్రైమ్ మిర్రర్:** రాజేంద్రనగర్ నియోజకవర్గం అక్రమార్కులకు, భూ దందాలకు అడ్డాగా మారుతోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. శంషాబాద్ మండలంలో కళ్ళు చెదిరేలా రూ. 1000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అడ్డగోలుగా చేతులు మారిపోతుంటే.. నాలుగు సార్లు గెలిచిన స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏం చేస్తున్నారని ఆయన నిలదీశారు. శుక్రవారం కాటేదాన్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోకల శ్రీనివాస్ రెడ్డి ఈ భూ కుంభ కోణానికి సంబంధించిన వివరాలను విలేకరుల ముందు ఉంచారు.?ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. శంషాబాద్ మండలంలో రూ. 1000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అడ్డగోలుగా చేతులు మారిపోతుంటే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇంట్లో పడుకున్నారా లేక డమ్మీగా మారిపోయారా? ఆయనకు తెలియకుండానే ఈ వ్యవహారం నడిచిందా? లేక తెలిసి కూడా నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నారా? ఈ రూ.1000 కోట్ల దోపిడీలో ఎమ్మెల్యే వాటా ఎంతో నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. నేను సీఎంకి అత్యంత సన్నిహితుడిని, నా వెనుక పెద్దలున్నారు" అని చెప్పుకుంటూ ఒక సొసైటీ వైస్ చైర్మన్ నియోజకవర్గంలో ఇష్టారాజ్యంగా చక్రం తిప్పుతున్నారని శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. సీఎం పేరు



వాడుకుంటూ బ్రోకరిజం చేస్తున్న సదరు నేత అండతోనే ఈ ల్యాండ్ స్కామ్ నడిచిందని, నాలుగు సార్లు గెలిచిన ప్రకాష్ గౌడ్ తన ఉనికిని కోల్పోయి కేవలం డమ్మీ ఎమ్మెల్యేగా మిగిలిపోయారని విమర్శించారు. ఇంత పెద్ద కుంభకోణంలో స్థానిక అధికార పార్టీ ప్రజాప్రతినిధి ప్రమేయం లేకుండా, కేవలం ఒక తహశీల్దార్ అంత సాహసం చేయగలరా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నా కలెక్టర్ ద్వారా ప్రభుత్వ దృష్టికి వెళ్లాలని, కానీ ఇక్కడ శంషాబాద్ తహశీల్దార్ తానే 'సీసీఎల్ఏ' అనుకుని గత ఫిబ్రవరి 28న అడ్డగోలుగా ప్రొసీడింగ్స్ జారీ చేశారని తోకల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. కోర్టు పేరు చెప్పిన ఈ ఉత్తర్వులు ఇవ్వడం వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో బయటపెట్టాలన్నారు. శంషాబాద్ మండలంలోని సర్వే నంబర్లు 172 నుండి 180 వరకు ఉన్న వివాదాస్పద ప్రభుత్వ భూములను, అలాగే సర్వే నంబర్ 626/1 పరిధిలోని క్రిమినల్ కేసులు ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం అత్యంత దుర్మార్గమన్నారు. ఇప్పటికే 94 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేశారని, మరో 176 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా అన్యాక్రాంతం చేయడానికి ఫైల్ సిద్ధం చేశారంటే శంషాబాద్‌ను దోచుకోవడానికి ఒక పెద్ద గ్యాంగ్ తయారైందని స్పష్టమవుతోందని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే ఏసీబీ దృష్టి సారించిందని, తహశీల్దార్‌ను పిలిపించి విచారిస్తున్నారని తెలుస్తోందని.. అయితే రాజకీయ ఒత్తిళ్లతో ఈ విచారణను నీరుగార్చకుండా, దీని వెనుక ఉన్న ఆ "సొసైటీ వైస్ చైర్మన్" ఎవరో, ఆ పెద్ద తలకాయలు ఎవరివో ఏసీబీ నిష్పక్షపాతంగా బయటపెట్టాలని డిమాండ్ చేశారు. . ఈ మీడియా సమావేశంలో స్థానిక బీజేపీ నాయకులు, బుచ్చిరెడ్డి, సంతోష్ గౌడ్, మన్మోహన్ రెడ్డి, బొమ్మ నరసింహ, మధిర్, ఎల్వీ రెడ్డి, టి. చిన్న, రామారావు, రామకృష్ణ నేత, శంకర్ రెడ్డి, సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా వడ్డేపల్లి నర్సింగరావు 12వ వర్ధంతి వేడుకలు

**ప్రజాసేవకు జీవితాంతం అంకితభావంతో పనిచేసిన గొప్ప నాయకుడు వడ్డేపల్లి నర్సింగరావు**

**బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్ పల్లి, మే 22 (క్రైమ్ మిర్రర్) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూ ఖనిజాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావు 12వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వివేకానంద నగర్ కాలనీలోని వీఎన్ఆర్ సర్కిల్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన కుమారుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని స్వర్గీయ నర్సింగరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ నర్సింగరావు ప్రజాసేవకు జీవితాంతం అంకితభావంతో పనిచేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందించారని, రాజకీయాల్లో విలువలు, నిబద్ధత, ప్రజల పట్ల ప్రేమతో ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన చూపిన సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల స్థానిక నాయకులు, అభిమానులు, కాలనీవాసులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావు కి ఘన నివాళులు అర్పించారు.

## ఘనంగా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**శ్రీ రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దొడ్ల రామకృష్ణ గౌడ్**



**కూకట్ పల్లి, మే 22 (క్రైమ్ మిర్రర్) :** ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు మాజీ కార్పొరేటర్ కార్యాలయం వద్ద అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభసందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఎన్.టి.ఆర్ నగర్ కాలనీ లోని షిరిడి సాయిబాబా దేవాలయంలో వెంకటేష్ గౌడ్ పేరుమీద హారతి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డివిజన్ పరిధిలోని సాయి నగర్ (రాఘవేంద్ర నగర్) కాలనీ లోని శ్రీ రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో యువనేత ఆధ్వర్యంలో వృద్ధులకు భోజనం అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అనంతరం వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్, పాండుగౌడ్, చిన్నోళ్ల శ్రీనివాస్, వాసుదేవరావు, వెంకటేష్, చాణిక్య, హరీష్, కటికరవి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉచిత వైద్య శిబిరం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్‌రెడ్డి**

గండిపేట(క్రైం మిర్రర్): ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్‌రెడ్డి పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రకాష్‌గౌడ్, ఈర్లపల్లి శంకర్, కాలే యాదయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్‌లు మల్‌రెడ్డి రాంరెడ్డి, జ్ఞానేశ్వర్, నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరామ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## తాపి మేస్త్రీకు అటావో--సెంట్రింగ్ మేస్త్రీకు బచావో

**సెంట్రింగ్ మెస్త్రీల బంద్ నిరసన సెగ**

**రిలే నిరాహార దీక్షకు ఇందిరా పార్కుకు బయలు దేరిన మైలార్‌దేవ్‌పల్లి జోన్ కాంట్రాక్టర్లు**






**గండిపేట(క్రైం మిర్రర్):** సెంట్రింగ్ పనులలో రెట్లు గిట్టక కాంట్రాక్టర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మైలార్‌దేవ్‌పల్లి జోన్ సెంట్రింగ్ అధ్యక్షుడు అడికె మల్లేష్ పేర్కొన్నారు.వారం రోజులుగా సెంట్రింగ్ పనులు బంద్ పాటిస్తూ నిరసన చేస్తున్న విషయం అందరికి తెలిసిందే .శుక్రవారం ఇందిరా పార్కులో సెంట్రల్ కమిటీ వారు రిలే నిరాహార దీక్ష కు పిలుపునిచ్చారు.దీంతో మైలార్‌దేవ్‌పల్లి జోన్ నుండి వారికి మద్దతూ తెలుపుతూ దుర్గా కన్వెన్షన్ నుండి ఆరాంఘర్ వరకు అధ్యక్షుడు అడికే మల్లేష్ ,ముఖ్య సలహాదారులు వేముల వెంకటేష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ..ప్రమాదకరమైన సెంట్రింగ్ పనులలో శ్రమనే నమ్ముకున్న కాంట్రాక్టర్లకు ప్రభుత్వం చేయుతనివ్వాలని డిమాండ్ చేశారు.తాపీ మేస్త్రీ అటావో --సెంట్రింగ్ మేస్త్రీకు బచావో అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సలహాదారులు ఎం దర్శన్ ,గద్దె యాదగిరి నేత,ఉపాధ్యక్షులు శామర్తి శంకరయ్య,ప్రధాన కార్యదర్శి పి అశోక్ ,కోషాధికారి ఎస్. బాల్ రాజ్ , సంయుక్త కార్యదర్శిలు యం దేవప్ప, సింహాద్రి , జి రమేష్ , ఎం రమేష్ రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేద్దాం

**గండిపేట(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఎస్ఐఆర్ డివిజన్‌కు సంబంధించిన సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సమావేశానికి బీజేపీ సీనియర్ నాయకులు మల్లేష్‌యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా స్థానికులకు మౌలిక వసతులు, కాలనీల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి సమస్యలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించే అంశాలపై విస్తృతంగా చర్చించడం జరిగడిందన్నారు. అలాగే పార్టీ బలోపేతం, బూత్ స్థాయి కార్యకర్తల సమన్వయం, రాబోయే కార్యక్రమాల విజయవంతంగా నిర్వహించేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడికే రాజు, అడికే మహేందర్, బల్ల శ్రీనివాస్‌యాదవ్, జి.శ్రావణ్‌కుమార్, గూడూరి అంజి, రామకృష్ణ, జోగు నగేష్, పి.నందు, రవికుమార్, సురేష్‌యాదవ్, సాయికుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్‌లో 'హైడ్రా' ఉక్కుపాదం!

**ఎయిర్‌పోర్ట్ కాలనీ సమీపంలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం.. భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాల కూల్చివేత**

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** శంషాబాద్ పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై 'హైడ్రా' అధికారులు మరోసారి ఉక్కుపాదం మోపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీ సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకుని ఉన్న కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ?సర్వే నెంబర్ 626/1 లోని సుమారు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి కొంతకాలంగా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయి. రంగంలోకి దిగిన హైడ్రా బృందాలు, సదరు నిర్మాణాలు పూర్తిగా అక్రమమైనవని నిర్ధారించుకున్నాయి. ఈ నేపథ్యంలో ఈరోజు ఉదయాన్నే భారీ జేసీబీ యంత్రాలతో ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు కూల్చివేతలను ప్రారంభించారు. కూల్చివేతల సందర్భంగా ఆక్రమణదారులు, స్థానికుల నుంచి ఎలాంటి నిరసనలు, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. భారీగా పోలీసు బలగాలను మోహరించి, ఘటనా స్థలానికి ఎవరినీ రాకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఉద్రిక్తతలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో కూల్చివేత ప్రక్రియను పూర్తి చేశారు.ప్రభుత్వ భూములను, చెరువులను ఆక్రమించి కట్టడాలు చేపడితే ఎంతటి వారైనా సరే సహించేది లేదని అధికారులు స్పష్టం చేశారు.

## కేంద్రానికి ఆర్‌బిఐ శుభవార్త

**రూ.2.87 లక్షల కోట్లు డివిడెండ్ ప్రకటన**

ముంబయి: కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్‌న్యూస్ చెప్పింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.2.87 లక్షల కోట్లు డివిడెండ్ రూపంలో చెల్లించనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. ఆర్‌బీఐ ఏటా మిగులు నిధులను కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్ రూపంలో చెల్లిస్తుంది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఈ మొత్తం ఊరట కల్పించే అంశం. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డు డైరెక్టర్లు నిర్వహించిన 623వ సమావేశంలో డివిడెండ్ చెల్లింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఈ స్థాయిలో డివిడెండ్ చెల్లించడం ఇదే తొలిసారి. దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, భయాందోళనల ముప్పును సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశ, విదేశీ సెక్యూరిటీలపై వడ్డీ, సేవలపై రుసుములు, కమిషన్లు, విదేశీ మారకపు ద్రవ్యం లావాదేవీలపై లాభం, అనుబంధ సంస్థల నుంచి ప్రతిఫలం రూపేణ ఆర్‌బీఐకు ఆదాయం లభిస్తుంది. కరెన్సీ నోట్ల ముద్రణ, డిపాజిట్లు-రుణాలపై వడ్డీల చెల్లింపులు, సిబ్బంది జీతభత్యాలు-పింఛన్లు, కార్యాలయాల నిర్వహణ ఖర్చులు, ఆకస్మిక పరిస్థితులు- తరుగుదలకు కేటాయింపులు వంటి వ్యయాలు ఉంటాయి. ఈ ఆదాయ, వ్యయాల మధ్య తేడానే మిగులు నిధులుగా వ్యవహరిస్తారు. ఈ మిగులు నిధులను కేంద్రానికి ఏటా బదిలీ చేస్తుంది. ఆర్‌బీఐ, ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో ఖజానాకు రూ.3.16 లక్షల కోట్లు సమకూరుతాయని బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది.

# ముఖ్యమంత్రి ప్రకటనించిన వేతనాల పెంపులో శాస్త్రీయత లేదు

## పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు

గండిపేట(క్రైం మిర్రర్): ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను పెంచి కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సచివాలయంలో కార్మిక శాఖ పరిధిలోని షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ కనీస వేతనాల పెంపుదలను ప్రకటించారన్నారు. సుమారు 14 సం॥ల తరువాత రాష్ట్రంలో కనీస వేతనాలు సవరించడం ఆహ్వానించదగ్గ పరిణామన్నారు. 26 జూన్ 2 నుండి సవరించిన వేతనాలు అమలు చేస్తామని ప్రకటించారు. కోటి 11 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం కల్గుతుందని చెప్పారు. ప్రకటించిన వేతనాలు పెరిగిన ధరలకు, అణుగుణంగా కార్మికులు, కార్మిక సంఘాల చేసిన డిమాండ్ను పట్టించుకోకపోవడం తీవ్ర అసంతృప్తిని కల్గిస్తుందన్నారు. ముఖ్యమంత్రి వేతనాల పెంపుదల కోసం క్యాబినెట్ సబ్ కమిటీ వేశామని, దేశానికే ఆదర్శవంతంగా ఉండేలా శాస్త్రీయ పద్ధతిలో కనీస వేతనాల పెంపుదల చేస్తామని ప్రకటించారన్నారు. ఆచరణలో చూస్తే ముఖ్యమంత్రి ప్రకటించిన వేతనాల పెంపుదలలో శాస్త్రీయత లోపించిందన్నారు. ఆశాస్త్రీయమైన పద్ధతిలో వేతానాలను ప్రకటించారన్నారు. పెరిగి ధరలకు కనీస వేతనాలు పెంచాలని ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. కనీస వేతనాలను రాష్ట్రంలో 3 జోన్లుగా విభజించారు. మున్సిపల్ కార్పొరేషన్స్, మున్సిపాల్టీలు, గ్రామీణ ప్రాంతాలుగా విభజించి వేతనాలు వేరువేరుగా ప్రకటించడాన్ని ఏఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అలాగే వేతనాలను 4 క్యాటగిరీలు విభజించి అన్ని రంగాలలో ఒకేరితిలో వేతనాలు పెంచడం వల్ల గతంలో ఎంప్లాయిమెంట్స్లో వివిధ రకాల పనులకు వివిధ




రకాలుగా ఉన్న పద్ధతి లేకుండాపోతుందన్నారు. దీని వల్ల నష్టం జరుగుతుందన్నారు. కనీస వేతనాల పెంపుదల సందర్భంగా కరువుభత్యం గురించి ప్రస్తావించక పోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారు. అని ఆయన అన్నారు. పెరిగిన వేతనాలు కూడా 4 క్యాటగిరీలో అన్స్కిల్డ్ వర్కర్కు రూ.16,000/-, సెమిస్కిల్డ్ వర్కర్కు రూ.17,000/-, స్కిల్డ్ వర్కర్కు రూ.18,500/-, హైస్కిల్డ్ వర్కర్కు రూ.20,000/-లు పెంచినట్లుగా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇందులో ఒక్క అన్స్కల్డ్ వర??కర్కు తప్ప మిగితా వారికి బేసిక్ కరువుభత్యం కలుపుకొని ఇప్పటికే వస్తున్న జీతానికి పెరిగిన దానికి పెద్ద తేడా లేదు. అవి కూడా జూన్1 కార్పొరేషన్లను ప్రకటించినట్లుగా చెబుతున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఇంకా తగ్గే పరిస్థితి ఉందని అన్నారు.

కాంట్రాక్టు లేబర్ జీవోనెం 11 ప్రకారం ఇప్పటికే రాష్ట్రంలో రూ.13,098 నుండి 23683 వరకు వేతనాలు పొందుతున్నారు. మరి ప్రభుత్వం పెంచింది పెద్దగా ఏమి లేదు. ప్రస్తుతం అమలులో ఉన్న జీవో నెం 4 తో పోలిస్తే కూడా కొన్ని క్యాటగిరీలలో స్వల్ప పెరుగుదలగాను, కొన్ని క్యాటగిరీలో ప్రస్తుతం పొందుతున్న వేతనం కంటే తగ్గింది. జీవో నెం 4లో స్కిల్డ్ కార్మికుడికి వేతనం రూ.19,572/-లు వుండగా ముఖ్యమంత్రి గారు ప్రకటించిన వేతనం రూ. 18,500/-లు మాత్రమే. గతంతో పోలిస్తే రూ. 1072/- లు తగ్గింది. దీంతో పాటు బిఆర్ఎస్ ఆధికారంలో వుండగా కనీస వేతనాల సలహామండలి బోర్డు అన్స్కిల్డ్ కార్మికుడికి కనీస వేతనం రూ.18,009/-లు, కరువుభత్యాన్ని ఒకొక్క ఫాయింటికి రూ.12/-లు సిపార్సులు చేశారు. దీంతో పాటు 2021 జూన్ 25న అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 5 జీవోలను జారీ చేసింది. వాటికి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గెజిట్ కూడా విడుదల చేయలేదు. ఇప్పటి వరకు అనుసరించాల్సిన ఏ ప్రామాణీకాన్ని కూడా పరిగణలోకి తీసుకోలేదు. కార్మిక సంఘాలు, కనీస వేతనాల సలహామండలి సిపార్సులను పరిగణలోకి తీసుకోకుండా మంత్రివర్గ ఉపసంఘం పేరిట కనీస వేతనాలు ప్రకటించారు. ప్రభుత్వం కనీస వేతనం రూ. 26,000/-లుగా నిర్ణయించాలని , పెరిగిన ధరలు, 1948 కనీస వేతనాల చట్టం, డాక్టర్ అక్రాడ్ ఫార్ములా, సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా వేతనాలు పెంచలేదు. శాస్త్రీయంగా లెక్కిస్తే రూ.32,000/-లు వస్తుంది. అయినప్పటికినీ కార్మిక సంఘాలు కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని డిమాండ్ చేస్తున్నాయి. కార్మిక సంఘాల డిమాండ్లను పరిగణలోకి తీసుకొని ముఖ్యమంత్రి ప్రకటించిన కనీస వేతనాలను సవరించాలని డిమాండ్ చేస్తున్నాన్నారు.

## రైతుల గోస పట్టని ప్రభుత్వం : కప్పాటి పాండురంగా రెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని గొప్పలు చెప్పుకుంటున్నా, క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితి మాత్రం దారుణంగా ఉంది. పండించిన పంటను అమ్ముకోవడానికి అన్నదాతలు పడిగాపులు కాస్తున్నా, సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరమని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ టిఆర్ఎస్ నాయకులు కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. జిల్లాలోని పలు మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ ధాన్యాన్ని తరలించిన 50% కూడా కొనుగోలు చేయలేదని, ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యతా ప్రమాణాల పేరుతో, ఆరబెట్టిన ధాన్యంపై కూడా తేమ ఎక్కువ ఉందని సాకు చెబుతూ క్వింటాలుకు 5 నుండి 8 కిలోల వరకు తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారు. ?కొనుగోలు కేంద్రాల వద్ద కనీసం త్రాగునీరు, నీడ లేక రైతులు, కూలీలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అకాల వర్షాల భయంతో ధాన్యం తడవకుండా ఉండేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులో లేవు. ?ఒకవేళ ధాన్యం విక్రయించినా, రైతు ఖాతాల్లోకి డబ్బులు ఎప్పుడు జమవుతాయో తెలియని అయోమయ స్థితి నెలకొంది. దీనివల్ల తదుపరి సాగుకు పెట్టుబడి కోసం రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రభుత్వం సన్న రకం వరిని పండించే రైతులకు క్వింటాకు రూ. 500 అదనపు బోనస్ రైతుల బ్యాంకు ఖాతాల్లో త్వరగా జమ చేయాలని అన్నారు. ?ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడి, అవసరమైనంత మేర గన్నీ బ్యాగులు అందించాలి.?తేమ శాతం పేరుతో రైతులను వేధించే మిల్లర్లు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అన్నదాతల కష్టాలను గుర్తించి ధాన్యం కొనుగోలును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## ధాన్యం తూకంలో మోసాలను అరికట్టాలి



**సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్**

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ఐకెపి కేంద్రాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . శుక్రవారం మండల కేంద్రంలో 5 ఐకెపి కేంద్రాలను సందర్శించి మాట్లాడుతూ వరి ధాన్యం నెల రోజులు గడుస్తున్న నేటికీ 30 శాతం ధాన్యానికి కాంటాలు వేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి లిఫ్ట్ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని సుదూర ప్రాంతమైన హుజూర్నగర్, కోదాడ ప్రాంతాలకు పంపించటం వల్ల సమయం వృధా కావటం వలన ఎగుమతి జరగకుండా లారీల కొరత ఏర్పడుతుందని వారు మండిపడ్డారు. లారీల కొరత మూలంగా కాంటాలు వేసిన ధాన్యం లిఫ్ట చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తరుగు పేరుతో రెండు, మూడు కిలోలు తరుగు తీస్తున్నారని అన్నారు. మిల్లు యాజమాన్యులు దిగుమతి చేసుకునే దగ్గర సమస్యలు సృష్టించి రైతాంగాన్ని నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఐకెపి కేంద్రాలు గాలిలో దీపాలుగా ఉన్నాయన్నారు. ఐకెపి కేంద్రాల సరిపడా గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలన్నారు. రైతాంగం ఆరుగాలం పండించిన పంట ఐకెపి కేంద్రాలకు వస్తే మద్దతు ధర కరువైతుందన్నారు. తేమ, బెరుకులు సాకుతో రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు ప్రకటనలకు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలుకు ఎలాంటి పొంతన లేకుండా పోయిందని వారన్నారు. వరి ధాన్యం కాంటా వేసే సందర్భంగా తూకాలలో జరుగుతున్న మోసాలను అరికట్టాలన్నారు. అకాల వర్షాలు వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం తక్షణమే కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. లేకపోతే అకాల వర్షాలు వస్తే మొత్తం రైతులు తీవ్రంగా పంట నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, నూతనకల్ మండల కార్యదర్శి తొట్లప్రభాకర్, రైతు సంఘం నాయకులు యానాల వెంకటరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం అన్‌లోడింగా వెంటనే చేయాలి

**బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఆదేశం**

ఆదిలాబాద్ : వరి ధాన్యం అన్ లోడింగ్ పక్రియను వేగవంతం చేయాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఆదేశించారు. శుక్రవారం తాండూర్ మండల కేంద్రంలోని కార్తికేయ రైస్ మిల్లును తాండూర్ తహసీల్దార్ జ్యోత్స్న తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుంచి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని అధికారులను కోరారు. గోదాములకు తరలించిన వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిలువ చేయాలని, తదుపరి ఆదేశాలు ప్రకారం తరలించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సబ్ కలెక్టర్ వెంట ఆర్ఐ బొలిశెట్టి పద్మజా, రెవిన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## పరిసరాల శుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు

**నర్కుడ గ్రామ సర్పంచ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్‌యాదవ్**



**గండిపేట(క్రైం మిర్రర్):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని నర్కుడ గ్రామ సర్పంచ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్‌యాదవ్ అన్నారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో పురాతన దేవాలయాల వద్ద స్వచ్ఛత-- పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, టూరిజం శాఖ అధికారులు, మెడికల్ ఆఫీసర్, ఎంపీవో, ఎంఈవో, పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచే అగ్రివర్సిటి నాణ్యమైన విత్తనాల విక్రయాలు మొదలు

**ఉపకులపతి ప్రొ.అల్దాస్ జానయ్య**

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వివిధ పరిశోధనా కేంద్రాలు, రైతు విజ్ఞాన కేంద్రాలు, కృషి విజ్ఞాన కేంద్రాలలోని క్షేత్రాలలో శాస్త్రవేత్తల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉత్పత్తి చేసిన నాణ్యమైన మూల విత్తనాన్ని విశ్వవిద్యాలయం వివిధ జిల్లాలలో ఏర్పాటు చేసిన (27) విక్రయ కేంద్రాలలో ఈ నెల 23 నుండి 30 వరకు నిర్వహించే విత్తన వారోత్సవాలలో భాగంగా సిద్ధంగా ఉంచిన సుమారు 1230 టన్నుల విత్తన విక్రయాలు నేటి నుంచి ప్రారంభమవుతాయని వర్సిటి ఉపకులపతి ప్రొ. అల్దాస్ జానయ్య ఒక ప్రకటనలో తెలియచేసారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు రాజేంద్రనగర్లో లాంచనంగా ప్రారంభిస్తారు. ఈ నెల 18 నుండి 23 వరకు అడ్వాన్స్ బుకింగ్ చేసుకొన్న రైతులు పట్టికలో చూపించిన ఆయా విక్రయ కేంద్రాల నుండి విత్తనాలను తీసుకెళ్ళాలని ఉపకులపతి రైతులను కోరారు. అదేవిధంగా అడ్వాన్స్ బుకింగ్ చేసిన రైతులకు విత్తనాలు విక్రయించగా మిగిలిన విత్తనాన్ని ఇతర రైతులకు ఆయా కేంద్రాల వద్ద అమ్మకానికి సిద్ధంగా ఉంటాయని తెలిపారు. విత్తన కొనుగోలుకు విత్తన లభ్యతను సంబంధిత కేంద్రాల ఇన్చార్జ్ నుండి ముందస్తుగా సమాచారం తెలుసుకొని అడ్వాన్స్ బుకింగ్ చేయని రైతులు ఆయా కేంద్రాలకు కొనుగోలుకు వెళ్ళాలని సూచించారు. ప్రతి రైతు, సంబంధిత విక్రయ కేంద్రాల నుండి విత్తనం కొనుగోలు చేసేటప్పుడు విశ్వవిద్యాలయ అధికారిక రశీదుతో పాటు సంబంధిత సాంకేతిక పత్రాన్ని విధిగా ఆయా శాస్త్రవేత్తల నుండి పొందాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ విక్రయ కేంద్రాలలో సంయమనం పాటిస్తూ విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు.

## కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్‌కు శంషాబాద్ విమానాశ్రయంలో వీడ్కోలు పలికిన బీజేపీ నాయకులు



**గండిపేట(క్రైం మిర్రర్):** కేంద్ర వ్యవాసయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు బీజేపీ నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. తెలంగాణ రాష్ట్ర అధికారిక పర్యటనలో భాగడంగా విచ్చేసి అధికారిక కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేసుకోని తిరుగు ప్రయాణంలో ఢిల్లీ వెళ్తున్న సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో మంత్రికి శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పొన్నమోని మల్లేష్‌యాదవ్, రంగారెడ్డి జిల్లా ఐటీ కన్వీనర్ చేడం వెంకటరమణగప్తా, రంగారెడ్డి జిల్లా బీజేపీ ఆఫీస్ సెక్రటరీ సాబాద విజయ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీకి 40 ఏళ్ల ఘన చరిత్ర

## ప్రజా సేవ -- ఆధునిక పోలీసు వ్యవస్థకు ప్రతీకగా నిలిచిన అకాడమీ





**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** ఆర్ బీవీ ఆర్ ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ 40వ వార్షికోత్సవ వేడుకలు గురువారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. నాలుగు దశాబ్దాలుగా పోలీసు శిక్షణ, ప్రజా సేవ, నాయకత్వ వికాసంలో విశిష్ట సేవలు అందిస్తున్న అకాడమీ ఈ సందర్భంగా తన ప్రస్థానాన్ని స్మరించుకుంది. వేడుకల ముగింపు కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ సంచాలకులు, సీనియర్ పోలీసు అధికారులు, శిక్షణార్థులు, భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. 1986లో ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీగా ప్రారంభమైన ఈ సంస్థ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీసు అకాడమీగా రూపాంతరం చెందింది. కాలానుగుణంగా సాంకేతికత, సైబర్ నేరాల భద్రత, సమాజ ఆధారిత పోలీసు విధానం వంటి రంగాల్లో శిక్షణ అందిస్తూ దేశంలోనే ప్రముఖ పోలీసు శిక్షణా సంస్థగా ఎదిగిందన్నారు. లిగవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ "పోలీసు వ్యవస్థ ప్రజల విశ్వాసానికి ప్రతీక కావాలి. యూనిఫాం అధికారానికి మాత్రమే కాదు, సేవా భావానికి, క్రమశిక్షణకు, మానవత్వానికి చిహ్నం" అని పేర్కొన్నారు. తెలంగాణ పోలీస్ అమలు చేస్తున్న షీ టీమ్స్, సైబర్ క్రైమ్ నియంత్రణ, మహిళల భద్రత కార్యక్రమాలను ప్రశంసించారు. సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, కృత్రిమ మేధస్సు ఆధారిత నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసు సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానం, చట్టపరమైన అవగాహన, సామాజిక బాధ్యత కలిగి ఉండాలని సూచించారు. అకాడమీ సంచాలకురాలు అభిలాష బిష్ట్ మాట్లాడుతూ, "సంస్థలు వ్యక్తుల వల్ల కాకుండా తరతరాల సమిష్టి కృషితో నిర్మితమవుతాయి" అని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పరిశోధనాత్మక, సాంకేతికత ఆధారిత శిక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. మూడు రోజుల వేడుకల్లో భాగంగా క్రీడా పోటీలు, రక్తదాన శిబిరం, విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబర్ భద్రత, మత్తు పదార్థాల నియంత్రణ, ప్రజా భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. 40 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీసు అకాడమీ, భవిష్యత్తులో ప్రజా కేంద్రిత, సాంకేతికత ఆధారిత ఆధునిక పోలీసు విధానానికి ఆదర్శంగా నిలవాలని అధికారులు ఆకాంక్షించారు.






## ఎస్ఐఆర్ ప్రక్రియకు బాధ్యతాయుతంగా సహకరించండి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్‌పేట్ సర్కిల్-16 కార్యాలయంలో జూన్ 15 నుండి ప్రారంభం కానున్న ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సీ రివిజన్) కార్యక్రమం విజయవంతమైన నిర్వహణకు సంబంధించి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో స్థానిక నాయకులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన అంశమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం, తప్పులు సరిదిద్దడం, మార్పులు మరియు చేర్పులు సమయానికి పూర్తి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంలో రాజకీయ పార్టీల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, తమ తమ ప్రాంతాల్లో ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమం గురించి వివరించి సర్వే సిబ్బందికి పూర్తి సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు తమ వివరాలను సక్రమంగా అందించి, ఓటరు జాబితా తయారీ ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల నాయకులు కార్యక్రమానికి సంబంధించిన పలు సూచనలు అందజేయడంతో పాటు, ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతం కావడానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన ఓటరు జాబితా అత్యంత అవసరమని, అందుకు ప్రతి పౌరుడు మరియు రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా సహకరించాలని డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య పిలుపునిచ్చారు.

## నేలకొండపల్లి మండలం లో ఇటీవల మరణించిన వారికి పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా 10 వేలు రూపాయల ఆర్థిక సహాయం

### మృతుల కుటుంబాలకు సాయం అందించి అండగా ఉంటామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలోని ఆరెగూడెం, ముఠాపురం,శంకరగిరి తండా రాజేశ్వరపురం,సుర్దేపల్లి, రామచంద్రాపురం,బోదులబం డ,కోనాయిగూడెం, ఆచార్లగూడెం గ్రామాల్లో ఇటీవల మరణించిన 140 కుటుంబాలకు పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు పది వేల రూపాయల సహాయాన్ని మృతుల కుటుంబాలకు అందజేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేద ప్రజల కష్టాలు తెలిసిన మనిషి అని అందుకే ప్రభుత్వ పథకాల తో పాటు పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా పలు సేవాకార్యక్రమాలు చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడాలి గోవింద రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాముల, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, గ్రామ కాంగ్రెస్ కోలేటి అశోక్, చిలకల భూషయ్య, వడ్డే ప్రసాద్, కొమ్మినేని హనుమంతరావు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# సూరారం దాహానికి కారణం ఎవరు..?

## పుష్కరాల హడావుడిలో గ్రామ సమస్యలను మర్చిపోయిన అధికారులు

## పట్టించుకోని గ్రామ పంచాయతీ సిబ్బందిపై గ్రామస్తుల ఆగ్రహం

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో పాలకుల నిర్లక్ష్యం కారణంగా గ్రామస్తులు తీవ్రమైన తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ఎంతో ప్రచారం చేసిన మిషన్ భగీరథ పథకం గ్రామ ప్రజలకు మాత్రం అందని ద్రాక్షగా మారింది. ఇదే సమయంలో సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లలో అధికారులు పూర్తిగా నిమగ్నమై గ్రామాల అసలు సమస్యలను పక్కన పెట్టారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పుష్కరాల ప్రచారం, ఏర్పాట్లకు ప్రాధాన్యత ఇస్తున్న అధికారులు, పాలకులు సూరారం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూరారం గ్రామంలో



తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొన్నప్పటికీ గ్రామ పంచాయతీ సిబ్బంది మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు.

మిషన్ భగీరథ నీరు రోజుల తరబడి రాకపోయినా సమస్య పరిష్కారానికి అధికారులు, సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. "గ్రామంలో నీళ్లు రావడం లేదు.. కానీ అడిగితే సమాధానం చెప్పేవారు లేరు" అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పుష్కరాల పనుల్లో అధికారులు బిజీగా ఉండగా గ్రామ ప్రజల ప్రాణాధారమైన నీటి సమస్యను పూర్తిగా గాలికొదిలేశారంటూ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించి మిషన్ భగీరథ నీటి సరఫరా పునరుద్ధరించాలని, లేకపోతే ఆందోళన చేపడతామని సూరారం గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.



# యువతకు జీపీఎల్-2 క్రీడా సంబరం

## రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారుల తయారీదే లక్ష్యం: నూకల వేణుగోపాల్ రెడ్డి

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్ మే 22: మిర్యాలగూడ పట్టణ ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో నూకల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపీఎల్ సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్‌ను ట్రస్ట్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారిని సన్మార్గంలో నడిపించాలనే ఉద్దేశంతో టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం ఎస్వీఆర్ యూత్, బీఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో జీపీఎల్ సీజన్-1 విజయవంతంగా నిర్వహించామని, ఈసారి మరింత విస్తృతంగా పోటీలను చేపట్టినట్లు చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో చిన్నారులకు ఉచిత సమ్మర్ వాలీబాల్, హ్యాండ్‌బాల్ శిక్షణతో పాటు ఫిజికల్ ఫిట్‌నెస్ గేమ్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. శిక్షణ పొందుతున్న పిల్లలకు గుడ్లు, పౌష్టికాహారం, పండ్లు అందజేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం సాంకేతిక యుగంలో పిల్లల్లో శారీరక దృఢత్వం తగ్గిపోతుండటంతో క్రీడలు అత్యవసరమయ్యాయని పేర్కొన్నారు. క్రీడలు మానసిక ధైర్యం, దేహదారుఢ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, భవిష్యత్తులో ఒత్తిడులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని కల్పిస్తాయని అన్నారు. జీపీఎల్ టోర్నమెంట్ ద్వారా నియోజకవర్గంలోని యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయిలకు తీసుకెళ్లడమే ట్రస్ట్ లక్ష్యమని వివరించారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కౌన్సిలర్ ఆడోత్ అశోక్, ఫిజికల్ డైరెక్టర్ కన్నెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, జవహర్ నాయక్, గడగోజు అశోకాచారి, లక్ష్మణ్, మహేష్, నాగరాజు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బపై అప్రమత్తం కావాలి

## మార్కెట్ వ్యాపారులు, ట్రాఫిక్ సిబ్బందికి అవగాహన

## ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

**మంచిర్యాల మే 22(క్రైమ్ మిర్రర్):** జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సూచించారు. వేడిగాలుల ప్రభావంతో వడదెబ్బ, సన్‌స్ట్రోక్, డీహైడ్రేషన్ వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మంచిర్యాల మార్కెట్ ప్రాంతంలో కూరగాయల వ్యాపారులు, ట్రాఫిక్ సిబ్బందికి వడదెబ్బ నివారణపై అవగాహన కల్పించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నపిల్లలు మధ్యాహ్న వేళల్లో బయటకు రావద్దని సూచించారు. ఉదయం 11 గంటలలోపు పనులు ముగించుకుని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని తెలిపారు. బయట పనిచేసే వారు తప్పనిసరిగా మంచినీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచుకోవాలని, తరచూ నీరు, పళ్లరసాలు, కొబ్బరినీళ్లు వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. తలపై గొడుగు లేదా తెల్లటి వస్త్రాలు ధరించడంతో పాటు లేత రంగు కాటన్ దుస్తులు వేసుకోవాలని చెప్పారు. ట్రాఫిక్ పోలీసులు, మార్కెట్ వ్యాపారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ఏపీడీ మలేరియా విభాగం సుమన్, ట్రాఫిక్ సిబ్బంది రాజమౌళి, మార్కెట్ వ్యాపారులు, మహిళలు పాల్గొన్నారు.



# ఓటరు జాబితాను సమగ్రంగా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించండి – జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

## అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు

## బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలు వెంటనే సమర్పించాలి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఓటరు జాబితాను సమగ్రంగా, పారదర్శకంగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తిగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించే లక్ష్యంతో ప్రత్యేక ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 25 జూన్ 2026 నుంచి ప్రారంభమై 01 అక్టోబర్ 2026న తుది ఓటరు జాబితా ప్రచురణతో ముగుస్తుందని, 25 జూన్ నుంచి 24 జూలై వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ముందుగానే ముద్రించిన ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని చెప్పారు. అనంతరం ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన తర్వాత క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ స్పష్టంగా చేశారు. విచారణలు, ధృవీకరణ ప్రక్రియ కొనసాగిన



అనంతరం తుది ఓటరు జాబితా ప్రచురిస్తారని వివరించారు. ప్రతి ఇంటికి బిఎల్ఓ లు కనీసం మూడు సార్లు వెళ్లి ఫారాల పంపిణీ, సేకరణ చేపడతారని పేర్కొన్నారు. మరణించిన, వలస వెళ్లిన, తదితర ఓటర్ల విషయంలో తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. బూత్ లెవెల్ లో ఏజెంట్లను నియమించి తమ ఎన్నికల యంత్రాంగానికి సహకరించేలా చూడాలన్నారు. మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లు జనన, పాస్‌పోర్ట్, విద్యార్హత , కుల, తదితర 12 రకాలు డాక్యుమెంట్స్ ను సమర్పించవలసి ఉందన్నారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని అన్నారు. ఫారం-6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఫారం-8 ద్వారా సవరణలు చేపడతామని తెలిపారు. ఆధార్ నంబర్ ఇవ్వడం పూర్తిగా ఐచ్ఛికమని స్పష్టం చేశారు. ఫారం నింపడంలో ఇబ్బందులు ఎదురైతే బీఎల్వోలు, హెల్ప్‌లైన్, ఈసీఐ ఓటర్స్ పోర్టల్ సేవలను వినియోగించు కోవచ్చున్నారు. ఇతర రాష్ట్రాలు లేదా విదేశాల్లో ఉన్న ఓటర్ల తరపున కుటుంబ సభ్యులు కూడా ఫారాలు సమర్పించవచ్చుని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన సందేశాలకు కలెక్టర్ వివరంగా నివృత్తి చేశారు. రాజకీయ పార్టీలు బీఎల్ఏలను నియమించిన వెంటనే వారికి ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల సంబంధిత శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా రోడ్డెక్కిన ఇందిరా క్రాంతి గ్రామదీపికలు

## వెలుగు వీవోఏ జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలు ప్రారంభం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా క్రాంతి పథకంలో పనిచేస్తున్న గ్రామదీపికలు, వివోఏలు (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు) తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యమబాట పట్టారు. రాష్ట్ర గ్రామదీపికల సమైక్య జేఏసీ, వివోఏ జేఏసీ పిలుపుమేరకు తిరుమలాయపాలెం మండల కేంద్రాల్లో నిరవధిక సమ్మెను ధర్నాను శుక్రవారం, మండల కేంద్రంలో ప్రారంభించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తిరుమలాయపాలెం మండల కేంద్రాల్లో గ్రామదీపికలు భారీ సంఖ్యలో రోడ్డెక్కి నిరసనలు చేపట్టారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ మహిళా సంఘాల బలోపేతం, స్వయం సహాయక సంఘాల నిర్వహణ, పేద మహిళల ఆర్థికాభివృద్ధికి గ్రామదీపికలు, వివోఏలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ ప్రభుత్వం సరైన గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, మహిళా సంఘాల పర్యవేక్షణ, బ్యాంకు లింకేజీలు, ఆర్థిక కార్యకలాపాల నిర్వహణలో నిరంతరం సేవలందిస్తున్న తమను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే గౌరవ వేతనాలు పెంచడం, ఉద్యోగ భద్రత కల్పించడం, ఈఎస్ఐ, పీఎఫ్,



ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం అందుతున్న వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారిందని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీవనం సాగించడం కష్టమవుతోందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఉద్యమమే మార్గమైందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు రావాలని, తమ అమూల్యమైన డిమాండ్లపై స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసేంత వరకు నిరవధిక సమ్మెలు కొనసాగిస్తామని జేఏసీ నాయకత్వం హెచ్చరించింది. ఈ నిరసన కార్యక్రమాల్లో గ్రామదీపికలు, వివోఏలు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమం లో వివో ఎలా జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల మండల ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ ఉమా పులి శెట్టి అరుణ సామినేని కరుణ నెట్టు స్వరూప రాణి గంధసిరి ఇందిరా మేకల కృష్ణవేణి గోపోజి ఉపేంద్ర నవిల మరియమ్మ మండాది కళమ్మ గుండా సువర్ణ కామల్ల లలిత నాయిని శ్రీలత కొమ్ము కళ్యాణి మహంకాళి ప్రసాద్ వాంకుడోత్ వెంకన్న తాళ్లపల్లి నరేష్ తాళ్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం లో చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ అరెస్ట్



ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని నగరంలో చైన్ స్నాచింగ్ పాల్పడుతున్న అంతరాష్ట్ర నిందితుడిని ఖమ్మం అర్బన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. ఖమ్మం ఖానాపురం హవెలి పోలీసుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ సర్కిల్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు నెంబర్ లేని పల్సర్ మోటార్ సైకిల్ పై ఓ వ్యక్తి అనుమానాస్పదంగా పోలీసులను చూసి పారిపోతుండగా పోలీసులు పట్టుకొని విచారించినట్లు తెలిపారు. అతను గుంటూరు జిల్లా, నల్లపాడు గ్రామం, అంకిరెడ్డి పాలెం చెందిన అంతరరాష్ట్ర దొంగ అయిన పట్నాల వెంకట దుర్గ ప్రభు ఏ అఖిల్ 29 సం,, జిమ్ ట్రైనర్ గా గుర్తించారు. శుక్రవారం నగరంలోని శ్రీరాం నగర్ రోడ్డు నెం. 7లో ఒక మహిళ ఆటో దిగి నడుచుకుంటూ వెళ్తుండగా ఆమె మెడలో బంగారు చైన్ ను గమనించి ఎలాగైనా లాక్కొని దొంగతనం చేయాలని నిర్ణయించుకుని, తనని ఎవరు గుర్తు పట్టకుండా ముఖానికి ఖర్చీఫ్ కట్టుకుని, తన మోటార్ సైకిల్ గుర్తు పట్టకుండా వుండేందుకు నెంబర్ లేకుండా, పల్సర్ అనే పేరు కనిపించకుండా అట్టి పేరుపై తెల్లటి స్టిక్కర్ అంటించి, ఆమె ప్రక్కనే తన మోటార్ సైకిల్ ను ఆపి, ఒక్కసారిగా ఆమెను వద్దకు వెళ్ళి చంపుతానని గట్టిగా బెదిరించి ఆమె మెడలో వున్న చైన్ బలవంతంగా లాక్కొని పారిపోతూ...తన మోటార్ సైకిల్ ఎక్కే క్రమంలో తను లాక్కొన్న చేతిలోని బంగారు చైన్ జారీ క్రింద పడినది. బాధితురాలు ఫిర్యాదుపై ఖానాపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తిరిగి శనివారం మరలా అదేవిధంగా ఒంటరి మహిళలను, వృద్ధులను లక్ష్యంగా చేసుకొని నేరాలకు పాల్పడాలని ఉద్దేశంతో ఖమ్మం కు వస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా కర్లపాలెం, పల్నాడు జిల్లా నర్సరావు పేట, ఒంగోలు జిల్లా అద్దంకి, గుంటూరు జిల్లా పొన్నూరు ఒంటరిగా వెళ్తున్న మహిళల లను లక్ష్యం గా మెడలో నుండి గొలుసులు లాక్కొని పోగా, ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు. ఆ ప్రాంతాలలో నిందుతుడిని చూస్తే గుర్తు పడతారని, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణంలో ఒంటరిగా వున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని వారి మెడలలో గొలుసులు దొంగతనం చేద్దామని ఖమ్మం పట్టణం వస్తునట్లుగా నిందుతుడు తెలిపినాడని ఏసీపీ వివరించారు. ముఖ్యం గా తాను డబ్బులు లోన్ తీసుకున్న జువీ× లు కట్టడానికి, తన కుటుంబాన్ని పోషించడానికి, తన విలాసవంతమైన జీవితానికి తనకు వచ్చిన డబ్బు సరిపోక పోవడంతో నేను ఎలాగైనా సులబంగా డబ్బు సంపాదించాలని అనుకుని ఒంటరిగా వెళ్తున్న మహిళల మెడలో నుండి గొలుసులు లాక్కెళ్లలాని నిర్ణయించుకుని నేరలకు పాల్పడినట్లు తెలిపారు. ఒంటరి మహిళలలు,వృద్ధులు ఇలాంటి నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ తెలిపారు.





# దుబ్బచర్ల గ్రామ పంచాయతీ లో అధికార దుర్వినియోగం.....?

### గ్రామ సర్పంచ్,కార్యదర్శి పై ఎంపిడిఓ, ఎం ఆర్ ఓ,ఆర్ డి ఓ,డీపీఓ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

### సమగ్ర విచారణ జరిపి గ్రామానికి న్యాయం చేయాలని గ్రామస్తుల డిమాండ్...!

**మహేశ్వరం ప్రతినిధి ( క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండలం దుబ్బచెర్ల సర్పంచ్,మరియు గ్రామ కార్యదర్శి అధికార దుర్వినియోగం చేశారని గ్రామస్తుల ఆరోపణ..దుబ్బచెర్ల గ్రామపంచాయతి సర్పంచ్ లిల్లీమేరి భర్త ఏరువ స్లీవారెడ్డి మరియు గ్రామపంచాయతి కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ కలిసి అధికార దుర్వినియోగంతో (ఎస్సి) మాదిగల స్మశాన వాటికను స్వాధీనం చేసుకుని వారి స్వప్రయోజనాలకోసం వినియోగిస్తున్నారు. గ్రామపంచాయతి కార్యదర్శి, మరియు సర్పంచ్ భర్త వల్ల గ్రామ ప్రజలకు నష్టం జరుగుతుంది.ఎస్సి వర్గానికి చెందిన ప్రజల హక్కులు దెబ్బతింటున్నాయి.ఈ విషయంపై గతంలో పలు మార్లు గ్రామస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదు.కాబట్టి ఈ విషయాన్ని గమనించి గ్రామపంచాయతి భూమిపై జరిగిన అక్రమాలను వెంటనేపరిశీలించాలని,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ,భూమిని తిరిగి గ్రామపంచాయతికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ..సంబంధిత అధికారులపై విచారణ జరపాలని ఎం పి డి ఓ, ఎం ఆర్ ఓ,ఆర్ డి ఓ,డి పి ఓ కు పిర్యాదు చేశామన్నారు దుబ్బచెర్ల గ్రామస్థులు ఈ కార్యక్రమంలో ఎర్ర కృష్ణ,పొట్టగళ్ల అశోక్,ఎర్ర రాజు,నడ్డి నరేష్,నడ్డి నర్సింహ,పొట్టగళ్ల దేవేందర్,జాను నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# కోదాడలో ఆపోజిట్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్

### 40 వాహనాల పట్టివేత --ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి







**కోదాడ మే 22 క్రైమ్ మిర్రర్ :** కోదాడ పట్టణంలో ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలను అరికట్టేందుకు ఈరోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ముఖ్యంగా ఆపోజిట్ డ్రైవింగ్ చేస్తూ ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తున్న వాహనదారులపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 40 వాహనాలను పట్టుకుని కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సిఐ శివశంకర్ ఆధ్వర్యంలో వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ఆపోజిట్ డ్రైవింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలు ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తాయని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, కోదాడ పట్టణ ఎస్సైలు సుధీర్ కుమార్, మన్సూర్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# కొత్త కార్ల సందడి.. వచ్చే నెలలో విడుదలకానున్న ఐదు మాడళ్లు

న్యూఢిల్లీ, మార్చి 28: దేశీయ ఆటోమొబైల్ రంగంలోకి మరిన్ని నూతన కార్లు రావడానికి సిద్ధమవుతున్నాయి. వచ్చే నెలలో కొత్తగా ఐదు మాడళ్లను విడుదల చేయబోతున్నట్టు దేశీయ, అంతర్జాతీయ వాహన సంస్థలు ప్రకటించాయి. వీటిలో ఫోక్స్‌వ్యాగన్, ఎంజీ, మెర్సిడెజ్ బెంజ్, టయోటా, నిస్సాన్‌లు ఉన్నాయి. ఒకవైపు ధరలు పెంచుతున్నప్పటికీ, మరోవైపు, నూతన వాహనాలను విడుదల చేయబోతున్నాయి. వీటిలో ఇప్పటికే పలు మాడళ్లను ప్రదర్శించాయి కూడా.

**ఫోక్స్‌వ్యాగన్ టైగూన్**

ఫోక్స్‌వ్యాగన్ మరో నయా మాడల్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేయబోతున్నది. ఐదేండ్ల తర్వాత టైగూన్ నయా మాడల్‌ను విడుదల చేస్తున్నది. 2021లో ఈ ఎస్‌యూవీని విడుదల చేసిన సంస్థ. .ప్రస్తుతం ఈ మాడల్‌ను ఆధునీకరించి, ముఖ్యంగా కొనుగోలుదారులు కోరుకుంటున్న విధంగా పలు మార్పులు చేసినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. 1.0 లీటర్ పెట్రోల్ ఇంజిన్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ కలిగిన ఈ మాడల్‌లో ఎనిమిది గేర్లు ఉండనున్నాయి.

**బెంజ్ సీఎల్‌ఏ మాడల్**

జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల సంస్థ మెర్సిడెజ్-బెంజ్ మరో ఎలక్ట్రిక్ మాడల్‌ను తీసుకురాబోతున్నది. వచ్చే నెలలో సీఎల్‌ఏ ఎంట్రీ-లెవల్ ఈవీ సెడాన్‌ను ప్రవేశపెట్టబోతున్నట్టు ప్రకటించింది. సింగిల్ చార్జింగ్‌తో 792 కిలోమీటర్లు ప్రయాణించే ఈ మాడల్‌లో 14 ఇంచుల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, గ్లాస్ రూఫ్ వంటి ఫీచర్స్‌తో తీర్చిదిద్దింది. ఈ కారు ధర రూ.55 లక్షల నుంచి రూ.59 లక్షల మధ్యలో ఉంటుందని అంచనా.



**టయోటా అర్బన్ క్రూజర్**

టయోటా కంపెనీ మరో ఈవీ మాడల్ అర్బన్ క్రూజర్‌ను ప్రవేశపెట్టబోతున్నది. 40 కిలోవాట్లు, 61 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్‌తో లభించనున్న ఈ కారు సింగిల్ చార్జింగ్‌తో 543 కిలోమీటర్లు ప్రయాణించ నున్నది. బ్యాటరీ-యాస్-ఏ-సర్వీసెస్(బాస్) ప్రొగ్రాం పద్ధతిన ఈ మాడల్‌ను ప్రవేశపెడుతున్నది.

**నిస్సాన్ టెక్టాన్**

నిస్సాన్ మరో ఎస్‌యూవీని విడుదల చేయబోతున్నది. రెనో డస్టర్‌కు ప్రత్నామ్నాయంగా టెక్టాన్‌ను తీసుకొస్తున్నది.

# ఫండ్స్‌లో పెట్టుబడులకు గిఫ్ట్ కార్డులు

న్యూఢిల్లీ: మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడుల దిశగా మరింత మంది ఇన్వెస్టర్లను ప్రోత్సహించేందుకు సెబీ.. గిఫ్ట్ కార్డులు లేదా గిఫ్ట్ ప్రీ పెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్లను (పీపీఐలు) ప్రతిపాదించింది. దీని ప్రకారం ఎవరైనా సరే గిఫ్టీపీపీఐలను కొనుగోలు చేసి వేరొకరికి కానుకగా ఇవ్వొచ్చు. ఈ గిఫ్ట్ పీపీఐలను స్వీకరించిన వారు వాటితో తమకు నచ్చిన మ్యూచువల్ ఫండ్ పథకంలో యూనిట్లను కొనుగోలు చేసుకోవచ్చు. ఈ ప్రతిపాదనపై సలహాలు, సూచనలను ఏప్రిల్ 14లోపు తెలియజేయాలని సెబీ కోరింది. గిఫ్ట్ పీపీఐలను ఎలక్ట్రానిక్ బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ లేదా యూపీఐ ద్వారా కొనుగోలు చేసుకోవచ్చు. వీటి కాల వ్యవధి ఏడాదిగా ఉంటుంది. గిఫ్ట్ పీపీఐ ద్వారా ఒక్కో ఇన్వెస్టర్ ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.50,000 వరకు ఇన్వెస్ట్ చేసుకోవచ్చని సెబీ పరిమితి పెట్టింది. గిఫ్ట్ పీపీఐలను అనుమతించాలంటూ మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమ చేసిన వినతి మేరకు సెబీ ఈ చర్యకు ఉపక్రమించింది. రిటైల్ కొనుగోళ్లకు సంబంధించి గిఫ్ట్ కార్డులు ఎంతో ప్రాచుర్యం పొందడం తెలిసిందే. ఇప్పుడు వీటిని పెట్టుబడుల వైపు మళ్లించేందుకు సెబీ నిర్ణయం తోడ్పడనుంది.

# ఐదేళ్లలో బంగారం మార్క్.. నిపుణుల కొత్త అంచనా!



పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ మేఘాలు, అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్తతల కారణంగా బంగారం ధరల్లో చాలా మార్పులు జరిగాయి. చాలామంది పెట్టుబడిదారులు విలువైన లోహాలపై పెట్టుబడులు పెడుతున్నారు. ఈ తరుణంలో ఫండ్స్‌ఇండియా గ్రూప్ సీఈఓ అక్షయ్ సప్రూ భవిష్యత్ పరిణామాల గురించి విశ్లేషించారు. భౌగోళిక రాజకీయ పరిణామాలను నియంత్రించడం చాలా కష్టం. ఇలాంటి సంఘటనలు గతంలో కూడా చాలా జరిగాయి. భవిష్యత్తులోనూ జరిగే అవకాశం ఉంది. కాబట్టి ఇలాంటి సంఘటనల కారణంగా.. పెట్టుబడిదారుడి తత్వం దారి తప్పకూడదని అక్షయ్ పేర్కొన్నారు. ఇన్వెస్టర్లు ప్రస్తుతం పాత పద్ధతులను వదిలిపెట్టి.. కొత్త విధానాలను అనుసరిస్తున్నారని అన్నారు. బంగారం ర్యాలీ చాలా వరకు పూర్తయింది. రాబోయే ఐదేళ్లలో.. ఇది గత సైకిల్ మాదిరిగా రాబడులను అందించకపోవచ్చు. మీ పోర్ట్‌ఫోలియోలో బంగారం ఇప్పటికే 5-10 శాతం ఉంటే, ఆ కేటాయింపును కొనసాగించవచ్చు, కానీ పెట్టుబడిని గణనీయంగా పెంచడం మంచిది కాదు. గోల్డ్ సిప్‌లను కొనసాగించవచ్చు, కానీ కొత్తగా చేసే ఏకమొత్తం పెట్టుబడుల విషయంలో జాగ్రత్త వహించాలి. వెండి విషయానికొస్తే, దాని అధిక అస్థిరత, నిలకడలేని రాబడుల కారణంగా సాధారణంగా చాలామంది దానికి ప్రాధాన్యత ఇవ్వరు అని అక్షయ్ సప్రూ పేర్కొన్నారు.ఇప్పుడు రూ.1,48,000 వద్ద బంగారం ధర 2030 నాటికి రూ.1.68 లక్షల నుంచి రూ. 2.25 లక్షల మధ్యకు చేరుకుంటుందని మరికొందరు నిపుణులు అంచనా వేస్తున్నారు. గోల్డ్ రేటు పెరగడానికి ప్రధాన కారణం సెంట్రల్ బ్యాంకుల భారీ కొనుగోళ్లు మాత్రమే కాకుండా ప్రపంచ దేశాల్లో ఏర్పడే ఆర్థిక అనిశ్చితి అని చెబుతున్నారు.

## ఎగుమతులు షురూ.. 75 దేశాలకు సెమాగ్లూటైడ్!

మధుమేహం, ఊబకాయం చికిత్సలో ఉపయోగించే సెమాగ్లూటైడ్ ఇంజెక్షన్ జనరిక్ వెర్షన్ల ఎగుమతులను ప్రారంభించినట్లు హెటిరో వెల్లడించింది. ట్రూగ్లిక్స్, రోల్‌మోడల్, మోటో జీ బ్రాండ్ల పేరుతో వీటిని విక్రయించనున్నట్లు వివరించింది. ఇవి డిస్పోజబుల్ పెన్ డివైజ్‌ల రూపంలో 0.25 ఎంజీ నుంచి 2.4 ఎంజీ వరకు వివిధ డోసేజీల్లో లభిస్తాయి. 75 పైగా దేశాలకు దశలవారీగా వీటిని ఎగుమతి చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. ముందుగా ఆఫ్రికా, ఆసియా, పశ్చిమాసియా దేశాల్లో అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించింది. నియంత్రణ సంస్థ సీడీఎస్‌సీవో అనుమతులు వచ్చాక దేశీయంగా కూడా దీన్ని ప్రవేశపెట్టనున్నట్లు సంస్థ పేర్కొంది. వర్ధమాన మార్కెట్లలో అందుబాటు ధరలో నాణ్యమైన జనరిక్ సెమాగ్లూటైడ్‌ని అందించాలనేది తమ లక్ష్యమని హెటిరో ఎండీ వంశీకృష్ణ బండి తెలిపారు.



## తీవ్ర సంక్షోభం తప్పదు.. కియోసాకి హెచ్చరిక

ప్రముఖ ఆర్థిక నిపుణుడు, 'రిచ్ డాడ్ పూర్ డాడ్' (=అఎష్ట్ర ఖున ౣశీశీతీ ఖున) రచయిత రాబర్ట్ కియోసాకి ఆర్థిక ప్రణాళికపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఆర్థిక పరిస్థితి, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్నవారు ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోతే ఎదురయ్యే పరిణామాలను ఆయన తన తాజా సోషల్ మీడియా పోస్ట్‌లో వివరించారు.



**నిర్లక్ష్యం.. నిశ్శబ్ద శత్రువు!**

తన కుటుంబ సభ్యురాలితో జరిగిన ఒక చర్చను ఉదహరిస్తూ.. "చాలా మంది ప్రస్తుత ఆర్థిక సంక్షోభాన్ని గుర్తించడం లేదు" అని కియోసాకి (=శీఎవతీ ఖఱఎశీయిఎఱ) ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 80 ఏళ్ల వయస్సు ఉండి, ఎటువంటి పొదుపు లేకుండా, ఇప్పటికీ పని చేయాల్సిన పరిస్థితిలో ఉన్నప్పటికీ.. చాలామంది "ఏం పర్వాలేదు.. సంతోషంగా ఉంటే చాలు (ఱశీత్ షశీతీతీఎ, ఎవ ష్ణుజూజూఎ)" అనే ధోరణిలో ఉండటం ప్రమాదకరమని ఆయన పేర్కొన్నారు.

**యువతకు విలువైన హెచ్చరిక**

ఆర్థిక సంక్షోభం ఎప్పుడైనా రావచ్చని, దాన్ని ఎదుర్కోవడానికి యువతకు ఉన్న అతిపెద్ద ఆస్తి "సమయం" అని ఆయన గుర్తు చేశారు. సమయం, ఆరోగ్యం.. ఇవే మనిషికి ఉన్న గొప్ప ఆస్తులు. వీటిని వృథా చేయకుండా పెట్టుబడిగా మార్చుకోవాలి.తాను 28 ఏళ్ల వయస్సులో ఇల్లు లేకుండా, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని.. కానీ ఆ వయస్సులో తాను నేర్చుకున్న పాఠాలే నేటి ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడానికి సహాయపడుతున్నాయని ఆయన వివరించారు.

**ప్రస్తుత పరిస్థితులు ఆందోళనకరం!**

ప్రపంచ దేశాల్లో ముద్రిస్తున్న 'నకిలీ కరెన్సీ' (ఫేక్ మనీ), పెరుగుతున్న జాతీయ అప్పులు, స్టాక్ మార్కెట్ కుప్పకూలే అవకాశాలను విస్మరించడం తెలివైన పని కాదని కియోసాకి హెచ్చరించారు. వయస్సు పెరిగే కొద్దీ కొత్తగా సంపాదించే సామర్థ్యం తగ్గుతుందని, అందుకే యువత తమ సమయాన్ని తెలివిగా ఖర్చు చేయాలని ఆయన సూచించారు.

## జేబులో జ్యూసర్.. బాటిల్ బ్యాగ్: ఇవిగో సమ్మర్ గ్యాడ్జెట్స్

మీ సమ్మర్‌ను రిఫ్రెషింగ్‌గా మార్చే 'స్మార్ట్' మ్యాజిక్ ఇదిగో! ఈ అదిరిపోయే గాడ్జెట్స్‌తో చెమటలకు గుడ్ బై చెప్పేసి, చిల్ అవ్వండి!ఆఫీసులో ఉన్నప్పుడైనా లేదా జిమ్ పూర్తి చేసొచ్చినా, బయట దొరికే షుగర్ డ్రింక్స్ తాగి విసిగిపోయారా? ఎక్కడున్నా సరే 'ఫ్రెష్'గా జ్యూస్ చేసుకోవాలనుకుంటున్నారా? ఇందుకోసమే వచ్చేసింది ఈ రీచార్జబుల్ పోర్టబుల్ జ్యూసర్! ఇది మామూలు మిక్సీ కాదు, మీరు ఎక్కడికి వెళ్లినా వెంట తీసుకెళ్లగలిగే ఒక మినీ మ్యాజిక్ బాటిల్! పైగా దీనికి వైర్లు లేదా ప్లగ్ పాయింట్లతో పనిలేదు. ఇందులో ఉన్న పవర్‌ఫుల్ బ్యాటరీని మీ మొబైల్ చార్జర్ లేదా పవర్ బ్యాంక్‌తో చార్జ్ చేసుకుంటే చాలు. ప్రయాణాల్లో ఉన్నా, క్యాంపింగ్‌లో ఉన్నా సెకన్లలో తాజా ఫ్రూట్ జ్యూస్‌లు, స్మూతీలు రెడీ అయిపోతాయి. జ్యూసర్ లీక్--ప్రూఫ్ డిజైన్‌తో వస్తుంది, కాబట్టి మీ బ్యాగ్‌లో పెట్టుకున్నా చిందుతుందనే భయం ఉండదు. ధర రూ. 570 మాత్రమే!



**బాటిల్ బ్యాగ్!**

బయటకి వెళ్ళినప్పుడు వాటర్ బాటిల్‌ను చేత్తో పట్టుకోలేక, బ్యాగ్‌లో పెడితే లోపల ఉన్న వస్తువులు తడిసిపోతాయని టెన్షన్ పడుతున్నారా? ఇకపై మీ బాటిల్‌ను స్టయిలిష్‌గా మోసుకెళ్లడానికి వచ్చేసింది ఈ వాటర్ బాటిల్ క్యారియర్ బ్యాగ్! ఇందులో బాటిల్‌తో పాటు మీ ఫోన్, డబ్బులు లేదా తాళాలు పెట్టుకోవడానికి ఒక జిప్పర్ పాకెట్ కూడా ఉంటుంది. పైగా దీనికి ఉన్న అడ్జస్టబుల్ షోల్డర్ స్ట్రాప్ వల్ల ఎవరికైనా ఇట్టే సెట్ అయిపోతుంది. వాటర్ ప్రూఫ్ మెటీరియల్‌తో తయారు చేయడం వల్ల వర్షం పడినా మీ ఫోన్, బాటిల్ సేఫ్‌గా ఉంటాయి! ఆఫీసుకైనా, జిమ్‌కైనా లేదా ట్రావెలింగ్‌కైనా ఈ బ్యాగ్ మీకు మంచి క్లాసీ లుక్‌ను ఇస్తుంది.

**ధర రూ. 500 మాత్రమే!**

ఫ్రిజ్‌లో ఉన్న ఐస్ ట్రే నుంచి ఐస్ ముక్కల్ని తీయడానికి కుస్తీ పడుతున్నారా? తీరా తీశాక అవి అక్కడక్కడా విరిగిపోయి చిరాకు తెప్పిస్తున్నాయా? అయితే మీకోసం వచ్చేసింది ఈ సిలికాన్ ఐస్ మేకర్ కప్పు!ఇది మామూలు ఐస్ ట్రే కాదు, ఒక స్మార్ట్ సిలికాన్ సిలిండర్. ఇందులో నీళ్లు పోసి ఫ్రిజ్‌లో పెట్టుకుని ఐస్ తయారు చేసుకోవచ్చు. దీనికున్న చిన్న బటన్ నొక్కితే చాలు, అరవై చిన్న చిన్న ఐస్ ముక్కలు టకటకా రాలిపోతాయి! చూడటానికి కప్పులా చాలా చిన్నగా ఉంటూ, మీ ఫ్రిజ్‌లో అస్సలు చోటు ఆక్రమించదు.

## బిగ్ షాక్.. భారత్‌లో దోహా బ్యాంక్ పూర్తిగా క్లోజ్!

భారతదేశంలో పదేళ్లకు పైగా తన కార్యకలాపాలను సాగించిన దోహా బ్యాంక్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే.. కటార్‌లోని దోహా బ్యాంక్ తన భారత్‌లోని రెండు శాఖలను మూసివేయాలని నిర్ణయించింది. కాగా ఇకపై కేవలం ఒక ప్రతినిధి కార్యాలయాన్ని మాత్రమే కొనసాగించనుంది. ఈ విషయాన్ని బ్యాంక్ ఒక ప్రకటన ద్వారా వెల్లడించింది. దోహా బ్యాంక్ భారతదేశంలో తన కార్యకలాపాలను జూన్ 2014 లో ప్రారంభించింది. మొదటి శాఖ ముంబైలో, తరువాత కొచ్చిలో రెండవ శాఖ ప్రారంభించింది. ఆ తరువాత 2016లో ఈ బ్యాంక్ భారతీయ మార్కెట్‌లో వృద్ధి చెందుతున్న ఆర్థిక పరిస్థితులను ఉపయోగించుకుని, గల్ఫ్ దేశం, భారతదేశం మధ్య రిమిటెన్స్ (ప్యారమిటెన్స్) అవకాశాలను లబ్ధిపరచడానికి ఇండియాలో సబ్సిడియరీ స్థాపించేందుకు అనుమతి కోసం ప్రయత్నిస్తుందని వార్తలు వచ్చాయి.ఇప్పుడు దోహా బ్యాంక్ వ్యూహం మార్పుతో.. భారతదేశంలో ప్రత్యక్ష కార్యకలాపాలను తగ్గిస్తూ, ప్రతినిధి కార్యాలయం ద్వారా మాత్రమే తన ఉనికిని కొనసాగించనున్నది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.. డబ్బులు జమ చేసుకోవడం విత్‌డ్రా చేయడం వంటివి ఇకపై ఉండదు. అయితే ఇది ఖతార్‌లోని ప్రధాన బ్యాంకుకు, భారతీయ కస్టమర్లకు మధ్య ఒక వారధిలా మాత్రమే పనిచేస్తుంది. అంటే వ్యాపార అవకాశాలను వెతకడం, దీనికి సంబంధించిన సమాచారాన్ని పంచుకోవడం వంటి పనులకు మాత్రమే ఇది పరిమితమై ఉంటుందన్నమాట.

## మరో కారు లాంచ్ చేసిన బీవైడీ: ధర ఎంతంటే?

చైనా కార్ల తయారీ సంస్థ బీవైడీ.. అట్టో 1 ఎలక్ట్రిక్ హ్యాచ్‌బ్యాక్‌ను '2026 బ్యాంకాక్ అంతర్జాతీయ మోటార్ షో'లో లాంచ్ చేసింది. దీని ధరలు భారతీయ కరెన్సీ ప్రకారం రూ.12.29 లక్షల నుంచి రూ. 13.15 లక్షలు.Advertisementబీవైడీ అట్టో 1 ఎలక్ట్రిక్ కారు.. ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న సాధారణ అట్టో కంటే భిన్నంగా ఉంది. ఇది క్లోజ్డ్ గ్రిల్, ఎయిర్ వెంట్లు, రెట్రో-స్టైల్ డోర్ హ్యాండిల్స్, 16 ఇంచెస్ అల్లాయ్ వీల్స్, కుడి వైపు ఫ్రంట్ క్వార్టర్ ప్యానెల్‌పై ఛార్జింగ్ ఫ్లాప్, కనెక్టెడ్ టెయిల్ లైట్, షార్క్-ఫిన్ యాంటెన్నా, ఇంటిగ్రేటెడ్ స్పాయిలర్ వంటివి పొందుతుంది.ఇంటీరియర్ విషయానికి వస్తే.. ఇది 7 అంగుళాల ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, వైర్‌లెస్ కనెక్టివిటీతో కూడిన 10.1-అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, అడ్జస్టబుల్ స్టీరింగ్, వైర్‌లెస్ ఛార్జింగ్, నాలుగు డిస్క్ బ్రేకులు, మూడు రాడార్లతో కూడిన రియర్-వ్యూ కెమెరా మొదలైనవి ఉన్నాయి.బీవైడీ అట్టో 1 ఎలక్ట్రిక్ కారు 38.88kWh బ్లేడ్ LFP బ్యాటరీ ప్యాక్‌తో 380 కిమీ రేంజ్ అందిస్తుంది. ఇందులోని ఎలక్ట్రిక్ మోటారు 74 దీhp పవర్, 135 చీఎ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.